Reg. No. 1118. విడిపత్రిక అణ్ణర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS. FRIDAY, 14-4-1944 No. 12

కొహిమా యుద్ధం-మగింపు దశ

రాత్రింబవళ్లు పిరంగిగుండ్ల మోత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12: అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి మంకే కరుగారు కొహిమాయుద్ధంగూర్చి వ్రాస్తూ ఈ యుద్ధం మగింపు దశకు వచ్చిందని సూచించి ఈక్రింది వివరాలు తెలుపుచున్నాడు: —

మణిపూరుగోడ్డు మసుపున కొహిమా ముఖ్యమైన పట్టణం. దిమాపూరుకు 45 మైళ్లు ఇంఫాల్‌కు 90 మైళ్లు. మూడు రోజులుగా అస్సాంరంగంలో కొహిమాదగ్గర ఘోరమైన పోరు జరుగుతోంది. పశ్చిమాశ నున్న గుండపై కూర్చుని శత్రువు కొహిమాపై గట్టిగా దెబ్బ తీస్తున్నాడు. పోరు చాలావరకు అవసాన దశకు వచ్చినట్లే నిన్న బిషన్ పూరు ప్రాంతాల బలగం తెచ్చి పడగొట్టు దామని ఒక జపానుసేన బయలుదేరిందని తెలిసి అక్కడికి ఆరుమైళ్ల దూరంలోనే మన సేనలు శత్రుసేన నెదుర్కొని హతమార్చినయి హతశేషులు నాగాకొండలలో తల దాచుకొని పలాయనానికై కాచుకూచున్నారు ఇంఫాల్‌కు 50 మైళ్ల దూరంలో ఇంఫోలంతెనను గూడా నాశనము చెయ్యాలని శత్రువు సన్నాహాలు చేస్తున్నాడు.

ఇంఫాల్‌కు ఉత్తర ఈశాన్యదిక్కుల 8 మైళ్ల వంపులో పోరు రోజురోజుకు ముమ్మర మౌతోంది. పగలు, రాత్రి అనే లెక్కలేక ఫిరంగుల మోతలు కర్ణపుటములు భేదించుచున్నవి.

ఇంఫాల్‌కు నైరృతిదిశను 44 మైళ్ల దూరంలో రోడ్డునకు శత్రువు వేసిన అడ్డును మనసేనలు దీసివేసినయి కొంచె మించుమించు దానికి కాపలాగావున్న శత్రుసైనికు లందరును చచ్చిపోయారు. బక్కడు మాత్రం ఖైదీగా పట్టుపడ్డాడు. ఇంఫాల్‌కు దక్షిణాన 87 మైళ్లలో శత్రువు నిలిచియున్నాడు. ఈ టిడ్డింరోడ్డున వీనివత్తిడి హెచ్చుతున్నట్లు నిన్న నొకవార్త వచ్చింది.

శత్రువుకు విపరీతనష్టం

తూర్పు ఈశాన్యదిశలనుంచి ఇంఫాల్ పైకి దూసుకు వచ్చు సన్నాహములో శత్రుసైనికులు చాలామంది చచ్చిపోతున్నారు. ఇది ఇవాళటి విశేషమని ఒక అధికార ప్రకటన తెలుపుతోంది


నాగా
మణిపూర్
ఇంఫాల్
కోహిమా
బిషన్‌పూర్
పాలెల్
ఉఖ్రుల్
కాంగ్పోక్పి
ఇంఫాల్
కాంగ్పోక్పి
కాంగ్పోక్పి
కాంగ్పోక్పి

బహిరంగ నోటీసు

పశ్చిమగోదావరిజిల్లా చింతలపూడి తాలూకాలో దీసిన అయ్యపరాజు సుబ్రహ్మణ్యం గారి తాలూకు పొగాకు, ఇతర సరుకుల అమ్మకపు ప్రయత్నము చేయుచున్నట్లు తమకు తెలియవచ్చినది. సరుకు పొగాకులలో, అనాదినుండి మా తాలూకు వ్యక్తులనాతోనుండి, మాకు, పశువులు, పిల్లలు, ఫీజులు, ఫీజు గా సేవలు నాకు చకపన్నూ, పంటదారుకు, కంపు, ఇంటిలు, గైడా గా పగకొనుటకు పన్నూ, వ్యవసాయపు పనిముట్లకు కావలసిన కలపయున్నూ ఫీజువాసీగా చాదుకొనుటకు మాకు వాస్తు లేదనిన్నీ, సదరు పొగాకును కొనదలచినవారు, తెలిసికోవలసిన యిందు మూలముగా ప్రకటించుచు మైనది.

ఇట్లు,
అయ్యపరాజు సుబ్రహ్మణ్యం వైతులు.

పేరు, ప్రఖ్యాతి, ఐశ్వర్యం

ఫిలిం ఎడిటింగు నేర్చి, పేరుప్రఖ్యాతి, ఐశ్వర్యం గడించండి. వివరాలకు 2 ఆణాల స్టాంపులతో వ్రాయండి. 6(2-57)

E. A. ACADEMY,
P. Box No. 233, Lahore.

HEWLETTS

హ్యూలెట్సు మిక్చర్
ఎల్లప్పుడు
అజీర్ణము
కడుపులోని
వ్యాధులకు
ఏవయస్సునైనను
నిరపాయకరమైనది.
70ఏండ్లకుపైగా పేరొందినది
K-23
కెమిస్టు లందరివద్దను, బజార్లలోను దొరకును.

హిమాలయన్ టూత్ పౌడర్



టూత్ పేస్టువలె బ్రష్‌తో వాడవచ్చును. దీనిలో సీమసున్నం పాడి లేదు. దంతవైద్యులు ఆమోదించినది. దంతవ్యాధి, చిగుళ్లనుండి రక్తం కారుట, నోటిదుర్వాసన వగైరాలు పోగొట్టును. ప్యాకెట్లలోను, సీసాలలోను దొరకును.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
యూనివర్సల్ యేజన్సీస్,
4, బందరు వీధి, మద్రాసు.
ఆంధ్రజిల్లా లన్నిటిలోను ఏజంట్లు కావలెను

"లివరైట్స్"
చిల్లల కడుపులో బల్లవాపుకు

బిడ్డలకు
శ్రేష్ఠమైన
ఆహారాన్ని
యిప్పటికి
చౌకధరకు
మీరాటం
కొనవచ్చును



గంటల పంచాంగం

శోభకృత్ సంవత్సర చైత్ర బహుళ షష్ఠి
బ్రాహ్మి శుక్రవారం ఏప్రిల్ 14 శుక్రవారం
బ్రాహ్మి రా 10-44 మొ రా 10-14 వర్జ్యం
రా 8-40 మొ 10-14 వ.

బహుళ సప్తమి ఏప్రిల్ 15 శనివారం
బ్రాహ్మి రా 9 4 మొ రా 9 20 వర్జ్య
ఉ 7-28 వర్జ్య రా 3-55 మొ 5-26 వ



అనువర్తిక

శోభకృత్ సంవత్సర చైత్ర బహుళ షష్ఠి
శుక్రవారము

శ్వేతజాతుల కృతఘ్నత

దక్షిణాఫ్రికాలోని భారతీయ సమస్యకు, అచటి రిపబ్లికన్ పార్టీ వారి జాతీయ దురహంకారమే కారణమని నుడువుట ఇటీవలవరకును పరిపాటియైనది. ఆ దేశమున, ఆసియా జాతుల కవమానకర మగు చట్టనిర్మాణమును భారతీయుల హక్కుల నిరోధించు ప్రచారమును, చాలవరకు ఆ పార్టీవారి చర్యలే యనియు, బ్రిటిషుసామ్రాజ్యైక్యతయే పరమలక్ష్యముగ గల డొమినియన్ పార్టీవారి రిట్టి వంకు పితచర్యల నేమాత్రము సహింపరనియు దెలుపుచుండిరి. అట్టి స్థితిలో, స్మట్సుసేనాని నాయకత్వమున, అధికారమునకు వచ్చినదాది, డొమినియన్ పార్టీవారు, భారతీయులపై గన్పరచుచున్న ప్రాతికూల్యమును, శ్వేతజాతీయ దురహంకారమును ఇతరులకెంతయు విచిత్రముగ గనుపించకమానదు.

ఈ సందర్భమున, స్మట్సు సేనాని నాయకత్వమున - భారతీయులు తమకు ప్రత్యేకింపబడిన ప్రాంతములలో దప్ప ఇతరప్రాంతములలో స్థిరాస్తుల సంపాదింపగూడదనియు, నివసించగూడదనియు నిషేధించుచు గావింపబడిన "పెగ్గింగు" శాసనమును భారతీయులు మరుపజాలరు. భారతీయసమస్య ఏదో విధముగ సంతృప్తికరముగ పరిష్కరింపబడునని యు, అందు కవసర మగు సూచనల గావించుటకు బ్రూంగారి అధ్యక్షతను విచారణ సంఘమును నియమించితి మనియు, అంతటితో తాత్కాలికము మాత్రమే నగు నీ "పెగ్గింగు" శాసనమును గురించి అంతగ రోషము పొందనవసరము లేదనియు దక్షిణాఫ్రికా నాయకులు దెల్పుచుండిరి. కాని గడచిన రెండురోజులుగా దక్షిణాఫ్రికా శాసనసభలో జరిగిన చర్చల గాలనిచూచో, సామ్యమగు పరిష్కారము గురించి ఎక్కువ ఆశల పడవలసినదనుగనుపించదు. దేశీయాంగ మంత్రి స్టార్కన్ గారు నుడివినటు లు, నిష్ఠపట్టిన జాతీయదురహంకార పేరిటను గుడ్డెద్దుపథన స్వాములును, వాణిజ్యపారిశ్రామిక స్వదేశీయతను గాదు తమకు పోటీలేకుండజేసు కొని అధికలాభముల సంపాదించదలచు శ్వేతవర్తకులును సూడ, న్యాయ మగు భారతీయుల నసంతృప్తి పిమ్మట రావలసిన హక్కులకు లక్షిత మగుచుండుట కృతనిశ్చయులై యున్నటులు ఈ శాసనసభ్యుల ప్రసంగములు వెల్లడించుచున్నవి.

దక్షిణాఫ్రికా దండలి భారతీయులు ప్రత్యేక హక్కులు గోరుట కాదు. శ్వేతజాతులు నడవలే లాగ్రం గూడ అనుకూలమగు ప్రదేశములలో నివసించుటకు, శ్వేతజాతులవలె తాము గూడ నిర్మాణ మేధము గ తమ వృత్తులు సాగించుకొను అధికారములను ఇతరజాతులవలె తమకు గూడ వోటింగు హక్కు కావలెనని భారతీయులు దెలుపు కోరికలును అక్రమమైన వని గాని, దేశము నందలి అన్యజాతుల న్యాయము గు హక్కుల కవి భంగము గల్గునని గాని యెవరును చెప్పజాలరు. అత్యంతప్రాథమికము లగు నీకనీస పౌరస్వత్వముల నిరాకరించు ఏ ప్రభుత్వము సు నాగరిక జాతులందు తలయెత్తుకొని తరుగజాలదు.

క్లార్కన్ గారు హెచ్చరించినట్లు, దక్షిణాఫ్రికానేటిటి యుచ్చ స్థితిని గాంచగల్గుటకు భారతీయుల కృషియే కారణము. భారతీయుల కాయకష్టముచే సంపదల సమకూర్చుకొని, భారతీయ జీవితరక్తములు పీల్చి పిప్పిచేసి బలసిన శ్వేతవర్గములు ఇట్లు ప్రవర్తించుట కంటె కృతఘ్నత యుండదు. దూరదృష్టిలోచించినయెడల ఇట్టి కృతఘ్నత శ్వేతజాతులకే నష్టకరము. బ్రిటిషుసామ్రాజ్యమునందత్యధిక సంఖ్యాకులు ఆసియా జాతీయులు. అందుచే, బ్రిటిషు సామ్రాజ్యపు భవిష్యత్తు చాలవరకు, ఇట్టి యధినివేశములు ఆసియా జాతులయెడల నవలంబించు వైఖరిపై నాధారపడి యుండును. అదిగాక, దక్షిణాఫ్రికానాయకులు - తమ యుద్ధకృషికి ప్రతిఫలముగ - ఆఫ్రికాఖండమునందలి ఇతరప్రాంతములపై నాధిపత్యమును తమ కప్పగింపవలెనని కోరుచున్నారు; సంగ్రామానంతరము, ప్రపంచ వ్యవహారముల నిర్వహించు అంతర్జాతీయ సంస్థయందు ప్రధాన మగుస్థానము నాశించుచున్నారు. ఈ కోర్కెల నాగరిక ప్రభుత్వములు పరిశీలించునపుడు, — దక్షిణాఫ్రికా ప్రభుత్వము — స్వదేశమున ఆసియాజాతుల యెడలను, ఇతర దేశీయుల యెడలను ఏవిధముగ ప్రవర్తించుచున్నదో, వారి హక్కులనేవిధముగ నలరక్షించుచున్నదో గమనించకమానవు.

భారతప్రతిష్ఠంభన: బ్రిటిష్ ప్రభుత్వనిస్పృహ

బ్రిటిషుప్రకటన వ్యాఖ్య

గ్లాస్గో, ఏప్రిలు 12:

"గ్లాస్గో హెరాల్డు" భారత ప్రతిష్ఠంభనను గూర్చి ఇట్లు వ్రాయుచుంది:—క్రిప్సు తతంగం అయిపోయాక బ్రిటిషు ప్రభుత్వం భారత ప్రతిష్ఠంభన పరిష్కారానికి ఏమీ పులుకుండా పలుకుండా రాయిలా కూర్చోవటం ఏమీ బాగుండలేదనీ, భారతి నాయకులను విడదల చెయ్యాలెనని ఈ మధ్యన సమ్రాగా రొక ప్రకటన చేశారు. వారి అభిప్రాయంలో ఏకీభవించే వారెందరో ఈ దేశంలో కోకొల్లలుగా వున్నారు. వేవెల్ ప్రభువు రాజప్రతినిధి పదవీగ స్వీకరణ సందర్భంలో ఏమన్నా గట్టిప్రయత్నం జరుపకుండేమో అనుకున్నాము గాని అట్లా అనుకున్నవారందరూ నిస్పృహులై పోవలసివచ్చింది. నాయకులను కదలవలసిందని అడిగేటప్పుడు పరిష్కారానికి ప్రబలటం కాన్ని తొలగించలేకపోయిన తప్పు తుదేనని సమ్రాగారు సూచించకపోలేదు.

సర్వోచ్చాధికార శాసనోల్లంఘన తీవ్రతమే కారణమైంది. యుద్ధకాలంలో సత్యాగ్రహం జరపడానికి వీలుగాదు. అది ఒక మోజు. కాంగ్రెసుమంత్రివర్గాలను గాంధీజీయే కూలద్రోశాడు. ఆయన ఒక్కముక్క అన్నాడంటే శాసనోల్లంఘనం అధఃపాతాళానికి పోవలసిందే. ప్రజలుకోరితిని నాయకులు విడుదలగా తారు. స్వాతంత్ర్యప్రభుత్వంగూడా పలుస్తుంది. భారతప్రజల పక్షాన ప్రజాప్రతినిధి ప్రభుత్వాన్ని కోరుచున్నారని సమ్రాగారంటున్నారు. ఇది పరీక్షించదగినదే అనను.

సోదరులు ఇల్లు పంచుకున్నట్లే

ఆంధ్రరాష్ట్రం పకిస్తాను కోర్కెవంటిదికాదు

కార్పొరేషను సన్మానానికి సర్ విజయగారి జవాబు

మదరాసు, ఏప్రిలు 12:

సర్ విజయగారు-కార్పొరేషను సన్మాన పత్రమునకు జవాబు తెల్పుచు యిదివరకొ సారి ఎం.సి.సి.జట్టుకు క్రికెటులోపోటించినపుడు యీ కార్పొరేషను సభవారు సన్మాన మొసంగియుండిరనియు జ్ఞాపకం చేసిరి.

తాను మదరాసుని ప్రేమించుటకు రెండు ముఖ్యకారణాలు గలవు. ఒకటి, మదరాసు ఆంధ్రుల దగుటచేతను, రెండోది తాను మొట్ట క్రికెటు ఆటకు అంకురార్పణం యీ వూరులో చేయుట చేతను. బెంగుళూరులో నేను క్రికెటు ఆట యందు వాటింగులో అందరినిమించి పూరుటవచ్చి మదరాసు యునైటెడు క్లబు వారితో మాజట్టులో ఆడుచకికి గోపాలను రెండు ఇన్నింగులలోను నను బౌలుచేసి ఓడించెను. అప్పటినుండియే నేను క్రికెటు "యోధుడను" అయినాను. (నవ్వు)

రాష్ట్రంగూర్చి ఆంధ్రులలోక

ఆంధ్రులును, తమిళులును, ఒక్కటిల్లి పిల్లలవంటివారు. ఆంధ్రరాష్ట్రికోర్కెలో ఒంటరితనం లేదు. పకిస్తానువంటి కోర్కె కాదు. సోదరులు ఒకయిల్లు విభజించి రెండువంటలు పెట్టుకొన్నట్లు ఎంచవలెనని మదరాసు నగరంలో ఎలిమెంటరీ పాఠశాలలందు తెలుగుబోధలేదని తెలిసింది. కాన్నందట్లు ఆ విషయమున శ్రద్ధ వహించి సౌకర్యంచేయాలి. ఇండియాలో నూడో ప్రధాన నగరమైనా మదరాసు ప్రకృతిశోభను పొందకార్యానికి ప్రధాన నగరంగా ఎంచబడుచున్నది. యీ వూరులో క్రికెటుఆటకు తగిన మైదానం (స్టాడియం) లేకపోవడం లోపం కనక కార్పొరేషను వారొక స్టాడియం కట్టించాలని సర్ విజయగారు సూచించిరి.

డెమొక్రాసి అంతర్ధానం

రాజకీయముల గూర్చి తెల్పుచు మిత్రమండలి విజయం లెక్కవసుచున్నా ఇండియా భావిభాగ్యం గూర్చి ఎట్టి ఆశలు అనుపడవు. భావిస్థితి మేఘావృతముగనే యున్నదనియు డెమొక్రసీ అన్నపదము నానాటికి తక్కువగ వినబడుచున్నదనియు చెప్పిరి. ఇతర దేశాలలో ప్రజాప్రతినిధి ప్రభుత్వం స్థాపించే ఉద్దేశం వారి కెన్నడు లేనందున, ఆ విషయం యీ రీతిగ యిపుడు బయటపడిందనియు చెప్పిరి.

మనము పాలించుచున్న దేశరక్షణనిబంధనలు ఎన్నిఉన్నాయో తెలియదు. ఏమి మాట్లాడదామన్నా భయమే. ఆ నిబంధనలు వేటికి వర్తించునో, వేటికి వర్తించవో తెలియదు. ఒకకథ జ్ఞాపకమొస్తున్నది. మనరామ్మినుండి ఒక ఉద్యోగి లాహోరుకి బదిలీఅయినాడు. అతనిభార్య అతనివెంట పోనంది. అచట ఎముకలు కొరికే చలిలో అతను భార్యలేని బాధ భరించలేక, రప్పింపగోరి, అప్పటి వైస్రాయికి ఓ కార్డు వ్రాసేడు తన భార్య వెంటరానన్నందున విరహంతో తాను మనస్థాపిత్రగ పనిచేయలేకుండుటచే యుద్ధకృషికి భంగం కలుగుచున్నదని తెలిపెను. దానికి జబాబేమన, హోరును మెంబరుని వైస్రాయిగారింటికి అర్థరాత్రిపుడు పిలిచిరి. "సర్, రెసాడ్డు, డి ఐ. ఆర్" కావలసిన పనిచేసిరి.

కేంద్రమానసభలో యిరువైపుల ప్రభుత్వం వారి సిబ్బంది, ప్రజాప్రభుత్వంతో ఏకీభవించలేదని స్పష్టమయినది. జబాబు దారికల ప్రభుత్వమైతే రాజనామా నిచ్చియుండురు. కాని మనం గిఫ్సు ఆఫ్ ఇండియా నిబంధనలచే పరిపాలింపబడుచున్నామనిరి.

వైస్రాయిగారి సర్వాధికారం చాలశోచనీయమయినది. వారు సభతీర్మానాన్ని ప్రజానిర్ణయాన్ని మన్నించియుండినచో, ప్రజలచే ఎంతో పొగడబడేవారు. కాని, అలా జరుగలేదు. డెమొక్రసీ అన్నది పట్టి బూటకం.

సి. రాజగోపాలాచారిగారితో తాను అన్నింటు ఏకీభవించకపోయినా, యీ సమయంలో తగూరైన మహనీయు లందరిని మించినవాడని నాయభిప్రాయం. ఇతరులు వారితో ఏకీభవించక పోవచ్చు, కాని వారు ముస్లిములతో ఒడంబడిక కుదరంది బలముత్యం కుదరదని ఘంటాపథంగా చెపుతున్నారు." అని సర్ విజయగారు రచిరి.

తమమిత్రులు పుల్లారెడ్డిగారు కమిమనరుగ నుండి నగరాభివృద్ధికి తోడ్పడు చున్నందుకు సంతసించుచున్నామనిరి.

ఆంధ్ర ట్రైబ్రూనల్

ఏప్రిల్ 15 వ తేదీన అడ్రామిలీపాగారి అధ్యక్షతను తాపీస్వరంలో జరుగనున్న కన్వెన్షన్ ఏ. నీలకంఠం, సి. వి. రామశాస్త్రి గారావుగార్లు వ్రాయుచున్నారు.

ప్రజాహితులే పాలకులుగ నుండవలెను

సర్ విజయ ప్రకటన

మద్రాసు, ఏప్రిలు 13:

సర్ విజయగారు ప్రస్తుత రాజకీయ పరిస్థితులనుగూర్చి ప్రశ్నింపగ యిట్లు తెలిపిరి:—

గాంధిగారిని యితర నాయకులు పడుచుమని దేశం గోలపెడుచున్నది. గాంధిజీపాత్ర పక్షపాతియనుట దుష్ప్రచారం ప్రస్తుతం ప్రజాప్రతినిధుల ప్రభుత్వం స్థాపించుటే విమోచనమార్గం అధికసంఖ్యావర్గాన్ని నమ్మకపోవడంతో, ప్రజల విశ్వాసాన్ని పొందిన యీకోర్కెపై ప్రభుత్వాన్ని స్థాపించాలిగాని, దేనుటవంటి బ్యాలెట్సు ఎవరో కొందరి చేతియందు తీసుకొనుటవలన చాలదు విశ్వాసం యిచ్చి పుచ్చుకోదగ్గదిని పాలకులు నుర్తి, చాలి. మన నాయకులకు విజయి పాలకవర్గము ఏర్పరచినచో దేశంలో పరమత్యాగం బలమధికమగును. (నవ్వు ప్రే)

గవర్నరుకి విన్నపము

మదరాసు, ఏప్రిల్ 12:

సర్ విజయగారు-ఆంధ్రమహాసభాధ్యక్షులు-నేడు మధ్యాహ్నం గవర్నరుగారిని సందర్శించి గోదావరిపుష్కరోత్సవ సందర్భమున రాజమండ్రిలో ఆంధ్రమహాసభవారు ఏర్పాటు చేయదలచిన అ భా. జాతీయ పరిశ్రమల ప్రారంభోత్సవము జరుప ఆహ్వానించిరి. వీలయితే వస్తానని గవర్నరుగారు తెలిపిరి. తుంగభద్రా ప్రాజక్టు త్వరగ కొనసాగించాలని, ప్రత్యేకంగా కడిమోస్టీమనులు స్థాపించాలని, ప్రత్యేక రాష్ట్రం గూర్చి వైస్రాయిగారితో సమయం వచ్చినపుడు చెప్పాలని, కోరగా గవర్నరుగారు సానుభూతితో విచారింతుమని చెప్పినట్లు తెలియుచున్నది.

గోదావరి పుష్కరోత్సవాలు

ధనసహాయానికై సర్ విజయ విజ్ఞప్తి

చెన్నపురి, ఏప్రిలు 12:

ఆంధ్ర మహాసభాధ్యక్షులు సర్ విజయగారు ఈ క్రింది ప్రకటనను గావిస్తున్నారు: —

పుష్కరోత్సవాల సందర్భంలో అ భా. జాతీయ పరిశ్రమల ప్రదర్శనం, సంగీతసభలు, వైజ్ఞానిక సభలు ఏర్పాటుచేశాం. ఆంధ్ర మహాసభ ఇల్లాంటి భారాన్ని తన భుజములపై వేసుకోవటం ఇదే మొదటి పర్యాయం ఈ వుత్సవాలు సభలు రాజమహేంద్రవరంలో జూన్ 10 వ తేదీ నుంచి 20 వ తేదీ దాకా జరుగుతాయి యావద్భారత దేశంనుంచీ యాత్రికులు తండోపతండాలుగ వచ్చే ఈ సందర్భంలో ఈ ఏర్పాటు చెయ్యాలచుకున్నాము.

ఇందులకు వుపసంఘాలను నియమించాం. వారంతా వారి వారి పనులకు ఉపక్రమించారు చాలామంది ప్రముఖులకు ఈ వుత్సవాల సందర్భంలో ఆహ్వానాలు పంపాము. ఆంధ్రసోదరులందరూ ఈవుత్సవాలు జయప్రదం గావటానికి యథాశక్తి తోడ్పడుతారని ఆశిస్తున్నాను.

స్వచ్ఛందసేవా దళానికి అధిపతిగా వుండటానికి వుయ్యూరు కుమారరాజాగారంగీకరించారు. రాజమండ్రి అడ్వొకేటు సి. వి. కృష్ణరావుగారు గూడా వాలంటీర్లకు తగిన సహాయం చేస్తామన్నారు. రోజుకు భోజనపు ఖర్చు సగటున యా 1/- అవుతుంది. అనగా యా. 10 వేలు ఖర్చు అవుతుంది. అందుకోసం ఆయా జిల్లాలయందలి సభల వాలంటీర్లను వారి భృతిని సేకరించి పంపించ ప్రార్థన. వలంటీరు దరఖాస్తు చెందిన వివరాలు కార్యదర్శి సర్వోత్తమరావుగారికి వ్రాసి తెలుపగలరు వచ్చును. ఆంధ్ర సోదరులు యీ ఉత్సవములను చక్కగా కొనసాగించి మనప్రతిమను ఇనుమడింపజేయవలెనని ప్రార్థిస్తున్నాను.

గుంటూరు పౌరులకు

సర్ విజయాభినందన

ఆంధ్రమహాసభాధ్యక్షులు సర్ విజయగారి క్రింది ప్రకటనను గావిస్తున్నారు. — గుంటూరు పౌరులు చూపిన ఆదరాన్ని నేను మరువలేను. వారి కంఠిగా కృతజ్ఞతలను ముఖ్యంగా శ్రీ పున్నయ్యశాస్త్రివంటి ఉత్సాహపరులు, శ్రీ కోటూరి లక్ష్మీపతివంటి కార్యదక్షులు, శ్రీ అరవపల్లి వెంకట్రావుగారివంటి ఉదారస్వాంతులు మరికొందరు లభించినదో మన ఆంధ్రోద్యమము సఫలముగా గలదని నేను ఘంటాపథంగా చెప్పగలను. వారందరి సహాయము, అనుపమమునిన్నీ ఇట్టి కార్యకర్తలు మనకు ఎంతయు అవసరములు నాన్నిన్నపు.

బెంగాలు ఆహారస్థితి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:

బెంగాలు ఆహారస్థితిని పర్యవేక్షించుటకు గాను ఆరాష్ట్రం గవర్నరు త్వరలో ఢిల్లీకి రానున్నట్లు తెలియుచున్నది.

అస్సాం బహ్మాయుద్ధం

సైనికకేంద్ర ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

ఇంఫాల్-టిడ్డింగ్ రోడ్డుమీద శత్రువులతో పోరాటం ఇంకా సాగుచూనే వున్నది. అయితే రక్షణల పోరాటం, గస్తీదళాల ఘర్షణలు తప్ప నేడు పెద్ద పోరాటాలు జరుగలేదు అని నేడు ఢిల్లీలో యున్న కేంద్రప్రకటన తెలుపుచున్నది.

ఇంఫాలు మైదానానికి పశ్చిమోత్తరదిశగా నున్న పర్వత పంక్తుల పరిసరాలలో ఉభయ పక్షాలకు నేడు భీకరమైన పోరాటం సంభవించింది. ఉభయ పక్షాలు చాలసేపు "బాహాబాహీ" ని పోరాడిన పిదప మనసేన లొక ప్రదేశాన్ని ఆక్రమించినట్లున్నది.

కొహిమా ప్రాంతంలో నేడు క్రొత్తరకపా లేమీ లేవు అచటి పరిస్థితులు నేడు కొంతవరకు మనకే అనుకూలముగ మారినవి.

ఈప్రాంతంలో మనసేనలు రస్తానుండి శత్రువుల తరుమగొట్టుచున్నవి.

మణిపూర్ లోయ (బర్మా)కు తూర్పుగా కుమాన్ పర్వత పంక్తుల ప్రాంతంలో అమెరికను పదాతిదళాలు- ఆ ప్రదేశం దుర్గమంగా వున్నా లెక్కింపక శత్రువులు దలపడి, శత్రువుల కపారనష్టం కలిగించి, నుఫమ్ నుండి వెనకకు గొట్టినవి.

మరాన్ ప్రాంతంలో మన సేనలు, హైరాన్ద్ర పొంచియుండి ఆకస్మికముగ శత్రులపైబడి 40 మంది జపానీయుల చంపిరి.

మగాంగ్ లోయలో, పంక్లూనకి దక్షిణాన, చైనా సేనలు ఇంకనుండు కు చొచ్చుకొనిపోయి, శత్రులపైబడినవి. హపలూనదివద్ద నున్న జపాను సైనికస్థావరాన్ని ముట్టడించి నిర్యాశపరిస్తున్నవి.

మోగాంగులోయకు పడమరగానున్న పర్వతపంక్తులనుండి దక్షిణముగ చొచ్చుకొని పోవుచున్న చైనాసేనలు 'పుమనిన్' కు దక్షిణముగానున్న చాల శత్రుస్థావరాలను నిర్యాశపరిచినవి.

మాచీఖండే ప్రాజెక్టు

1 వ పేజీ తరువాయి

స్కీము ఆంధ్రదేశానికి సంపదవృద్ధికి మూలకందము కావలదు.

రాయలసీమకు

పాపనాశనం పైకరా మేటూరు విద్యుచ్ఛక్తి స్కీములు రాష్ట్రంలో దక్షిణ తూర్పు భాగములకు పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడగలవు. మా చిఖండి ప్రాజెక్టు పూర్తిఅయినచో ఉత్తర సర్కారులలో టుంటూరును, ఇంక నీరాష్ట్రంలో మిగిలియున్న భాగం రాయలసీమ అచట కొద్ది అణాల వేతనానికి ప్రజలు రాళ్ళుపగులగొట్టవలసిన దుస్థితి పోవుటకు తుంగభద్రప్రాజక్టు నిర్వహింపబడాలి. అంతవరకు వేచియుండక మైసూరురాష్ట్రం నుండి విద్యుచ్ఛక్తి ఎదువు తెచ్చుకొని ఆ ప్రాంతాల పారిశ్రమలు అభివృద్ధిచేసుకొనవచ్చును. మైసూరులో జోగ హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము త్వరలో పూర్తికానున్నది ఇపుడు కొల్లెగాలు పట్టు పరిశ్రమకు 12 మైళ్ల దూరంలో పరిమార్దు కావతల నున్న మైసూరు పవరు స్టేషను నుండి విద్యుచ్ఛక్తి తెప్పించుట కంగీకరించబడెను. పరిశ్రమాభివృద్ధి విషయమున రాజకీయ సరిహద్దులు మరిచిపోవాలి. తెలుగురాష్ట్రంలో వెయ్యి మయిళ్ల దూరాన వున్న ఉత్తరాంధ్రం నుండి విద్యుచ్ఛక్తి తెచ్చుకొనవలసిన్న సరిహద్దు అవతల పరరాష్ట్రంలో పరిమైళ్ల దూరంలోను నున్న పవరుస్టేషనునుండి కొనుక్కోడం లాభకరం కాదా? అందుచే బుందేల్ఖండ్ పద్ధతులు నడవరించాలి గాని స్థలాభిమానాలతో ప్రాకులాడకూడదు. ఇపుడు చిఖండి నాశనం స్కీమునుండి తిరువాంకూరుకు పద్యుచ్ఛక్తి నిచ్చి వారి ఎల్మమినూపరిశ్రమకు మద్దతునుప్రభుత్వంవారు తోడ్పడుచున్నట్లే, మైసూరునుండి శక్తి తెచ్చుకొని రాయలసీమకు తోడ్పడవచ్చును." అని రామసోమయాజులుగారు తెలిపిరి.

వీడ్కోలు పత్రము

లెక్కాలజీ బ్యాచులు ఆంధ్రవిద్యార్థుల సంఘంవారు నిన్నసాయంకాలం 11 వ వార్షికోత్సవం డా॥ బి. వి. నారాయణస్వామినాయుడుగారి అధ్యక్షతను జరిగి. శ్రీ॥ సి॥ వి॥ రామశాస్త్రిగారు సన్మానపత్రమును చదువుచు, విద్యార్థులు ధ్యేయోన్ముఖులై సభ్యులందు, భావిపౌరులుగ లేదు విధ నెరవేర్చుటకు తివారుగా తీయారు కావాలని పిలుపునిచ్చిరి. తరువాత పరిశ్రమలు ఎక్కువై ఇనీరులు ఉత్పత్తి చాలకుండుటకు అన్నారు. పోయి కూలిగారి ఇంజనీరింగు ప్రధానకొనియాడి మన ప్రభుత్వం కన్నవారు ప్రభుత్వం చేస్తే ఇంజనీరు కావాలని పోరుమన్నారని వారిచేత వుపన్యసించి విద్యార్థులు తమ మార్గము నడుపుకోవాలని. విద్య పేర్చుటలోనే మేము పాటుపడుచు అభివృద్ధి చేయుచున్నారని.

జయతి గారి పరిశీలనం అనంతరం వందనము లర్పించుటతో సభ ముగిసెను.

అద్వైతము రామమూర్తి గారి పర్యటన

బెజవాడలో కాంగ్రెస పరిశ్రమలు యమును దర్శించితి

(మా స్వకీయవిలేఖరి)

బెజవాడ, ఏప్రిల్ 12:

మదరాసు ప్రభుత్వ అడ్వైజరగు ఎస్. వి. రామమూర్తిగారు నిన్న ఒంగోలు నుండి ఇచట కరుదెంచిరి. కృష్ణా కలెక్టరు రంగప్ప బంగారాగారు వంటరా, ప్రత్యేకాధికారిగా రిచట చేతికాగితి పరిశ్రమికశాలలను జని దర్శించిరి. మదరాసు పోవుచున్న గ్రామకాగితములు మొదలగునవి నిన్నటిరి ముందు యుపకరణమునకు దేవచ్చునని పల్కిరి.

పిమ్మట రామమూర్తిగారు ఓయ్యూరు మిల్లులకు వెళ్లి ఎన్నిపట్టుల ఎంతవిద్యుత్తు వచ్చునో పరీక్షించిరి గలిపత్తరలకు లెక్కప్రకారము నూరు బస్తాల ధాన్యానికి 71 బస్తాల బియ్యము ప్రభుత్వపు క్రొత్తవారిద్రామిక నిపుణులగు శ్రీ వెంకాజగారు అడ్వైజరుగా కి స్వాగతమొసగి తీసుకొనివెళ్లి పరిశ్రమలను చూపించిరి.

ఈపరిశ్రమలయందున కార్డులు బోర్డులు కాగితము గోనెసంచులు కాగితము తయారుచేయబడుచున్నది. వీనిని కాలికట్టునందలి పద్యుపరిశ్రమలయందువారు పయోగించుచున్నారు. ఇదిగాక, గాజులపల్లెలో (కర్మాలు) నొకటి కడపలో నొకటి దక్షిణాల్లాలలో నురిమొకటి మొత్తము మూడు గ్రామకేంద్రములు నెలకొల్పుటకు ప్రభుత్వమువారి రిదరకే ఉత్తరువు చేరిరి. బెజవాడకేంద్రమున జరుగనున్న పనిని అడ్వైజరుగారు ప్రశంసించి ఇట్టి పరిశ్రమలవలన వ్యర్థమైపచ్చునని అధికారులు నిర్ణయించిరి. అంతకంటె యోగ్యమైన బియ్యము వచ్చునని ఈ వత్సరము రైతులు లాభపడుచున్నారు.

నేడు మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి అడ్వైజరుగారు ఆకీడు వెళ్ళెదరు. అచటనుండి ఛిమవరమునకు జనెదరు. 13 వ తేది సాయంత్రంవర కచటనే యుందురు.

రష్యాయుద్ధం

1 వ పేజీ తరువాయి

కెర్చ్ అనుకూలంగా రష్యనుల అదీనమైనట్లు జర్మను రేడియోలో ప్రకటించారు.

స్మాలాను పశ్చిమంగా శత్రుకాల్బలటాంకుదాడులను ఎదిరించి, చాల జనపదములను రష్యను దళములు ఆక్రమించినవి. 187 శత్రుటాంకులు, 131 రుపాకులు, 61 విమానాలు 7483 లారీలు, రష్యన్లకు చిక్కినవి. 6988 మంది జర్మను లు ఖైదీలుగా పట్టుబడిరి. యుద్ధభూమిపై 2600. జర్మను శవములు పడినవి.

రుమేనియాలో బెసారాబియాకి వైరుతిన రష్యనుదళములు ఫ్లాట్టెనీగ్రామాన్ని మరికొన్ని జనపదములను ఆక్రమించినవి. కిషినేవ్ సమీపంలో 30 జనపదములను కొత్తగా రష్యనులు ఆక్రమించిరి.

చుక్కబంగాలలో చిక్కిపోయిన జర్మను సేనలలో ప్రస్తుతం 6 డివిజనుల కాల్బలం, 7 టాంకు డివిజనులు, ఒక మోటారు డివిజను అంతకలిసి 13 వేలమంది జనం, 81 టాంకులు మిగిలివున్నవి.

ఇజియమ్ రక్షణలో గండి

ఇజియమ్ వద్ద వున్న జర్మన్ రక్షణలో గండిపడింది. ఆ దిట్టప్రక్కల 150 జనపదములు రష్యనులవశమైనవి.

ప్రస్తుతం రణరంగాన అతి వేగంగా మరలిపోయే జర్మనులను రష్యనులు తరుముచున్నారు. కెర్చ్ ద్వీపకల్పంలో శత్రువులను రష్యనులు చుట్టుముట్టివేస్తున్నారు. 110 జనపదములు రష్యనుల అదీనమైనవి. ఆక్కాశ్శి, ఏడుబావుల ప్రాంతం, అయిదు రైల్వే జంక్షనులు చేజిక్కినవి. 2000 మంది జర్మనులు ఖైదీలుగా పట్టుబడిరి. యుద్ధరంగంపై 8000 జర్మను శవములు పడినవి. చాల శత్రుయుద్ధసామగ్రి రష్యనులకు చిక్కిపోయినది.

నిన్న రష్యారంగంలో మొత్తంమీద సోవియటు బలములు 132 జర్మను టాంకులను నాశనం చేసినవి. 47 శత్రువిమానాలను కూల్చినవి.

వ్యాయామోపాధ్యాయ ప్రతిభా పోటీలు

వ్యాయామోపాధ్యాయ, ఏప్రిల్ 12:—

వ్యాయామోపాధ్యాయ ప్రతిభా పోటీలు: మే 21.11/21.11 బాలురు 20 75/20 75; అర్హులు 20.13; 20 13 ఉరుకులు 19.93/19.93 జడత 19 85 / 19 85 మార్చి 19.70 / 19.70 మిడ్లింగ్ హోలు Unreceived

ఓనెల (గరిష్ఠదర) 21-13
(కనిష్ఠదర) 21-09

మోనెల కాలుడా ఫలితాలు

మే. ప్రారంభం వెం		21 10
పేజ	"	20 03
[illegible]	"	21 11
[illegible]	"	20 11

బెజవాడలో పట్టపగలు హత్య

బెజవాడ, ఏప్రిలు 11:

నిన్న పుదయం బెజవాడ సబు జెయిలు స్ట్రీటు వార్డును ఒట్టలి రూపులమ్మ గవర్నరు పేటు మార్కెటులో కూరగాయలు కొనుక్కొని, బయటకు వస్తూవుండగా ఎవరో పొడిచిరి. వెంటనే ఆమె చనిపోయెను. వెంటనే పోలీసువారు వచ్చి విచారణ జరిపిరి. ఈసందర్భమున రాని అంజయ్య అను నతను అరెస్టు చేయబడినట్లు తెలియుచున్నది.

రాజమహేంద్రవరము మునిసిపాలిటీ

రాజమహేంద్రవరము, ఏప్రిల్ 10:

రాజమహేంద్రవరం మునిసిపాలిటీని ఏలరద్దుచేయ (dissolve) కూడదో తెలుపమని గవర్నమెంటువారు యిచ్చిన నోటీసును గురించి ఆలోచించుటకు నిన్న సాయంకాలము, న్యూకియము హాలులో రావుసాహేబు చుక్కా అప్పలస్వామి పెద్దిగారి అధ్యక్షతక్రింద రాజమహేంద్రవర మునిసిపలుసంఘ సభ జరిగెను.

కౌన్సిలును రద్దుచేయవద్దనియు, యిప్పటి ప్రతిష్టంభనకు పూర్తిగా కారకులైన శ్రీ వైకోమెస్‌గారిని ఆ పదవినుండి తొలగింపమనియు కోరుచు శ్రీ ఎర్రా పార్థసారథస్వామినాయుడుగారు రెండు తీర్మానమును ప్రవేశపెట్టిరి. ఈ తీర్మానమును డాక్టరు దబ్బా ప్రసాద సుబ్బరామయ్యగారు బలపరచిరి.

ఈ తీర్మానము సక్రమముగ లేదని శ్రీ మోహన్‌గారు పాయింటు ఆఫ్ ఆర్డరును లేవదీసిరి.

శ్రీ మోహన్‌గారి పాయింటు ఆఫ్ ఆర్డరును అంగీకరించుచు శ్రీ పార్థసారథి స్వామిగారి తీర్మానమును చర్చించుటకు వీలులేదని వైస్ ప్రెసిడెంటుగారు నుడివిరి

అంతటితో సభ ముగిసెను. స్వ. వి.

నమూనాలు

గన్నవరం తాలూకా రైతుసంఘం ఏప్రిల్ 23 వ తేదీ మధ్యాహ్నం గన్నవరంలో సమావేశం అవుతుందని కార్యదర్శి వ్రాయుచున్నాడు.

ఆకస్మికమరణం

అనంతపురం జి. బోర్డు ఇంజనీరు వెంకటాచలంపిళ్లెగారు

ధర్మవరం, ఏప్రిల్ 9:

ధర్మవరం రేణిగుంట మిక్సెడు మయిలులో మదనపల్లికి ప్రయాణంచేస్తూన్న అనంతపురంజిల్లాబోర్డు ఇంజనీరు జి. వెంకటాచలపిళ్లెగారు ఆకస్మికముగ మరణించిరి. వారి వెంటనే వున్న, వారి మరదలు ఈదృశ్యము చూడగనే మూర్ఛిల్లెను. పిళ్లెగారు తీయవ్యాధినే బాధపడుచుండిరనియు, చికిత్సకై 3 మాసాలు సెలవు తీసుకొని మదనపల్లికి బయలుదేరినయు తెలియుచున్నది. వీరు అనంతపురంనుండి 6వ తేదీని మోటారులో ఇచ్చటకు వచ్చిరి. కారులోనే రెండుసార్లు కాఫీత్రాగిరట. ధర్మవరంస్టేషన్‌లో రేణిగుంట మెయిలులో రెండవతరగతిబండిలో కెక్కి కూర్చుండిరి రెండుమార్లు కొద్దిగా దగ్గిరి. అంతలోనే అసువులుబాసిరి.

మూర్ఛిల్లిన మరదలుకు స్థానిక అసుపత్రిలో చికిత్సగావింపబడెను.

రేట్లతగ్గుదల

పొన్నూరునుండి చీరాలకు, చీరాల నుంచి చిలకలూరుపేట, ఇంకొల్లుకు కిట్లు బస్సు ఛార్జీలు సగానికి సగం తగ్గించబడినవి. గుంటూరుజిల్లా రోడ్ ట్రాఫిక్ బోర్డువారి ఉత్తరువుల ననుసరించి పైతగ్గింపులు జరిగినవట ప్రయాణీకులు సంతోషిస్తున్నారు. బస్ ఓనర్సు గుసుగుసలాడుకొనుచున్నారు.

మహిళావైజ్ఞానిక శిబిరం

గుంటూరుజిల్లా మహిళాసంఘ కార్యవర్గసమావేశం ఈ 1 న శాఖమూరి కోటమ్మగారి అధ్యక్షతను సమావేశం పంది. పిరేశలింగ కర్ణంతి జరపాలనీ, పేనెలాఖరుకు పై వైజ్ఞానికశిబిరం 20 రోజులు నిర్వహించి పిల్లలకు తర్ఫీదు నివ్వాలనీ, తీర్మానాలు చేయబడినవి.

అనుభవసారం

శ్రీ పండిత చిదిరెమఠం వీరభద్ర శర్మగారు రేపల్లెలో ఈ 2, 3, 5, 6, తేదీలలో మహోపన్యాసాలు చేశారు. రేపల్లె వీరశైవ సంఘమువారు 'అనుభవసారం' ముద్రణకుగాను శ్రీ శర్మగారికి 500 రూపాయలు సమర్పించుకొన్నారు.

ఆంధ్రమహాసభ గుంటూరు

త్యాగయ్యకీర్తనల పోటీపరీక్ష

(స్వకీయవిలేఖరి)

గుంటూరు, ఏప్రిలు 9:

ఈ దినము గుంటూరు టవునుహాలులో ఆంధ్రమహాసభ అధ్యక్షతక్రింద శ్రీ త్యాగరాజకీర్తనల పోటీపరీక్ష ప్రారంభోత్సవము శ్రీశ్రీశ్రీ సర్ విజయరాగారు జరిపారు.

శ్రీవిజయరాగారుమాట్లాడుచు యికమీదట ఆంధ్రమహాసభవారు ఆంధ్రదేశములోనున్న సంగీత విద్వాంసులకు తగిన దోహదమిచ్చి, ఆంధ్రమహాసభవారే "సంగీత పోటీలు" యేర్పాటుచేసి, తగినబహుమతు లిచ్చునట్లు చెప్పిరి.

శ్రీ చుండూరు వెంకటరెడ్డిగారు మాట్లాడుచూ ఆంధ్రులు త్యాగరాజ కృతులను, అర్థము భావము ప్రయోగము తెలియకుండ, పాడవలెననియు, వాని ప్రచురణ ప్రత్యేకముగా ఆంధ్రులు జరుపవలెనని కోరారు.

శ్రీ బోలిశెట్టి అధినారాయణశాస్త్రి, పర్వతినేని వీరయ్యచౌదరిగార్లు ఈ పోటీపరీక్షపెట్టుటకు కారణములు తెలుపుచు, త్యాగరాజకృతులు అర్థము తెలియకుండ, చక్కని సంగీతశైలిలో పాడినవారికి ఆంధ్రమహాసభవారు రజతపాత్ర బహుమానము నిచ్చెదరని చెప్పారు.

చాలమంది స్త్రీలు, పురుషులు, బాలికలు, బాలురు పోటీలలో పాల్గొన్నారు

శ్రీ బలిదేపల్లి సీతారామయ్య, పారుపల్లి రామకృష్ణయ్య, పి వీరయ్యచౌదరిగార్లు పోటీపరీక్షల న్యాయమూర్తులుగా నుండిరి.

ఈనాము రైతులసభ

బెజవాడ, ఏప్రిల్ 10:

నిన్న బెజవాడ కమ్మహాస్టలులో ఈనాముల రైతులసభ జరిగింది. న్యాయవాద ప్రముఖులను ఆరేపూడి రామానందచౌదరిగారు అధ్యక్షత వహించారు. గుంటూరు, కృష్ణ, పశ్చిమగోదావరిజిల్లాలలోని గ్రామాల ప్రతినిధులు సభకు హాజరైనారు. ఈనాము, అగ్రహారం, కండ్రిక ముల్ గ్రామాలలోని రైతులకు జిరాయితీ హక్కును కల్గజేస్తూ 1936 లో జస్టిసు మంత్రివర్గం ప్యాసుచేసిన అక్టు, మైనరు ఈనాములు, పోరంబోకులు గ్రాంటులకు పూర్వమే వున్నచో, అట్టి ఈనాములకు వెల్లదని మద్రాసుహైకోర్టు తీర్పు నిచ్చుటచే రైతులకు కల్గు నష్టాన్నిగూర్చి వివరించి ఆందోళనచేయుటకై సభ ఏర్పాటు చేయబడింది. చర్చానంతరం ఈ క్రింది తీర్మానం ఏకగ్రీవంగా అంగీకరింపబడినది.

"ఈనాము లేక అగ్రహారం గ్రాంటుగా నిచ్చునప్పటికే మైనరు ఈనాములుగాని, పోరంబోకులుగాని వున్న యెడల అట్టి గ్రాంటులు మద్రాసు ఎస్టేట్సులాండు అక్టు సెక్షను 8 క్లాసు (ప) క్రిప్రకారం ఎస్టేటు కావనియూ, సదరు అక్టు అట్టి గ్రాంటులకు వర్తింపదనియూ, ఖండ్రికలు పూర్తిగా యీనాము గ్రామములు కావనియూ మద్రాసు హైకోర్టువారిచే యిచ్చిన తీర్పులు మద్రాసు ఎస్టేట్సులాండు (సవరణ) అక్టు, 1936 ముఖ్యోద్దేశములకున్నూ, ఆశయములకున్నూ, లోగడ హైకోర్టువారిచే నీయబడ్డ తీర్పులకున్నూ అనుగుణ్యంగా లేకపోవుటయేగాక వ్యతిరేకముగా నున్నందునయున్నూ, ఈతీర్పులవల్ల అనేక వేల రైతుల జిరాయితీ హక్కులకు భంగము కల్గినందునయున్నూ ఎస్టేట్సులాండు అక్టును తిరిగి సవరణ చేయగలందులకు ఈసభవారు మద్రాసుప్రభుత్వమువారిని ప్రార్థించుచున్నారు.

పై విషయమును గురించి ఆందోళన చేయుటకున్నూ, ప్రభుత్వంవారి దృష్టికు డెప్యుటేషన్ పెట్టుటకున్నూ ఒక కమిటీ ఏర్పాటు చేయబడింది.

సత్యాగ్రహం

కేలంగిలో ఈ 7 ఉదయం 11 గంటలకు శ్రీ మంతెన సత్యనారాయణరాజు, శ్రీ పెద్దిశెట్టి సుబ్బరాజుగార్లు జాతీయవారం కార్యక్రమం కరపత్రాలు పంచిపెడుతూ, యుద్ధ వ్యతిరేకమైన కేకలు వేస్తూ గ్రామవీధులవెంబడి తిరిగి, తణుకు వైపుకు వెళ్లారు.

రాజీనామా

గూడూరు పంచాయతీబోర్డు సభ్యులు శ్రీ యర్రంరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డిగారి పరిపాలన సక్రమంగా లేదను కారణాన్ని ప్రకటిస్తూ బోర్డుసభ్యుని రాజీనామా నిచ్చారు. పదిహేడు మంది సభ్యులగల బోర్డులో, అధ్యక్షునితో సహా నలుగురు ఉన్నారు.

రెడ్‌క్రాస్ ధ్వజోత్సవం

ఈ 3 న అమలాపురంలో పై ఉత్సవం జరిగింది. దీనికంటే ఉత్సవం పంపు జరిగింది. సుమారు 2 మైలు దండాలద్వారా వసూలయినది.

కానూరు ప్రాజెక్టు

కొన్ని వివరాలు

(స్వకీయవిలేఖరి)

నిడదవోలు, ఏప్రిల్ 10 —

కానూరుప్రాజెక్టు స్కీమునుక్రింద సాగు అయ్యే భూమి మొత్తము 3500 ఎకరములు గలదు. ఇందు మొత్తం పుగాకు నిమిత్తం సుమారు 920 ఎకరములు సాగుకాబడుచున్నది. కానూరుప్రాజెక్టు స్కీము క్రింద, కానూరు 409 ఎకరములు, కానూరు అగ్రహారం 200 ఎకరములు, ఉనులమర్రు 207, జేలిదన్ను 503, నడుపల్లి 307, నిడదవోలు 833, డి. ముప్పవరము 60, మునిపల్లె 561, కలకచర్ల 550, ఎకరములు సాగు అగునని ప్రభుత్వమువారి అంచనా తెలియజేయుచున్నది. ఈ పైగ్రామాల భూములుగాక విజ్జేశ్వరము 250 ఎకరములు, వద్దూరు 200, గోపవరము 200, పురుషోత్తంపల్లి 100, నిడదవోలు 200, కలవచర్ల 200, పందలపర్రు 50, డి. ముప్పవరం 50, మునిపల్లె 100, కోరుపల్లె 200, కానూరు 200, కానూరు అగ్రహారము 100 మొత్తం 1450 ఎకరములు. ప్రభుత్వఅంచన 3500 ఎకరములుగాక అదనముగా సాగు అగుటకు అనేక అవకాశములు గలవు.

కానూరు కాలువ స్కీము 8 మైళ్లు పొడవుగలిగి యున్నది. దానిక్రింద ఆక్రమణ అయ్యే భూమి సుమారు 130 ఎకరములు. కానూరు ప్రాజెక్టు క్రింద ఖాతా కాబడ్డ మొత్తం 5 లక్షల 18 వేల రూ. 1937 సం॥ లో లాండు ఎక్విజిషను క్రింద సుమారు 72 వేల రూపాయలవరకు ప్రభుత్వంవారు కంపెన్సేషనుక్రింద యివ్వదలచినారు. ప్రస్తుత పరిస్థితులనుబట్టి 72 వేల నుండి 1 లక్ష 50 వేలవరకు పెంచినారు.

సబు డివిజనును ఎత్తివేయుట

కానూరు ప్రాజెక్టు మరికొన్ని యితర ప్రాజెక్టుల స్కీములు నిమిత్తమున్నూ నిడదవోలులో ప్రత్యేక సబ్బంధితో తెరచిన కానూరు ప్రాజెక్టు సబుడివిజనును మార్చి 31 వ తేదీతో మూసివేసిరి.

దెందులూరు పంపింగు స్కీము

ఈ డివిజను క్రిందనే పనిచేయవలసియున్న ఏలూరు తాలూకా దెందులూరులో ఏర్పాటుచేయనున్న పంపింగు ప్రాజెక్టు స్కీమునుకూడ రద్దుగావించుటకు ఆలోచనలు జరుగుచున్నట్లు తెలియుచున్నది. ప్రభుత్వమువారిచ్చుట రైతులకు 25 వేల రూపాయలు ఈ పంపింగుస్కీముకు కంట్రిబ్యూటు చేయవలసినదిగా అడిగినట్లున్నూ, రైతులు మొదట్లో అందులకంగీకరించి యిప్పుడు కొంతమందిరైతులు అందుల కంగీకరించకపోవుటచేతను యీ స్కీమును అమలుపరచడమా? మానడమా? యనే విషయాలు యిప్పుడు అధికారుల ఆలోచనలలో నున్నట్లుకూడ తెలియవచ్చినది. ఈ దెందులూరు పంపింగు స్కీము క్రింద సుమారు 1500 ఎకరముల సాగుకు సుమారు 2 లక్షల 70 వేల రూపాయలకు ఎస్టిమేటు జరిగినట్లు తెలియుచున్నది.

రిక్రూటింగ్ ఆఫీసు

ఈ 5 న గుంటూరులో శ్రీ టి. భాస్కరరావు నాయుడు (కలెక్టరు) గారు రిక్రూటింగ్ ఆఫీసు ప్రారంభోత్సవం చేశారు.

గుంటూరు కో ఆపరేటివ్ బ్యాంకు ఎన్నికలు ఈ 6 న జరిగినాయి శ్రీ రాప్పటూరి వెంకట పున్నారావుగారు ప్రెసిడెంటుగాను, రావుసాహెబ్ డా॥ సి. హనుమంతరావునాయుడుగారు కార్యదర్శిగాను ఎన్నుకో బడ్డారు.

రాజమహేంద్రవరం

రాజమండ్రి వైశ్య సేవాసదనం వార్షికోత్సవం ఈ 5 న శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మగారి అధ్యక్షతను జయప్రదంగా జరిగింది.

ఎల్. ఎం. పి. ల సభ ఈ 5 న రాజమండ్రి గవర్నమెంటు ఆసుపత్రిలో డా॥ డి. దుర్గాప్రసాదరావుగారి అధ్యక్షతను జరిగింది.

ది అల్యామినియం కాస్టుబేర్ మాన్యుఫాక్చరరు ఎసోసియేషనువారు ఈ 6 న తీరన్ లాల్‌కంపెనీ మేనేజింగు డైరెక్టరుగారికి అల్పాహారమిచ్చారు.

మంత్రశాస్త్ర ప్రవీణ శ్రీ పిట్టా చంద్రమౌళిశాస్త్రిగారు బెజవాడలో హనుమదుపాసనమంత్రశాస్త్రాన్ని గురించి వుపన్యసించారు.

బందరు: స్థానికమునిసిపల్ కమీషనరు అన్వర్ హుసేన్‌గారు 1943-44 లో పనులన్నిటిని చక్కగా చేసినందుకు మునిసిపల్ సిబ్బందిని అభినందించుటకు ఈ 5 వ తేదీన ఒక విందు నేర్పాటు చేసి మునిసిపల్ అధ్యక్షులు కె. వి. గమణయ్య నాయుడుగారు, లోకల్ బోర్డు వైస్ డిప్యూటీ ఇన్‌స్పెక్టరు డి. సుబ్బరాయశాస్త్రి, ఉపాధ్యాయులు పి. రాజు, సిద్ధాంతీయ యాదవరంగ అగ్రహారపు రాఘవరెడ్డిగార్లు విందుకు హాజరైనారు.

చిత్తూరు తహశీల్దారు కేసు

19 వ ప్రాసిక్యూషన్ సాక్షి క్రాసు పరీక్ష

చిత్తూరు, ఏప్రిలు 12:

చిత్తూరు డిప్యూటీ మాజిస్ట్రేటు శ్రీ డబ్ల్యూ. డి జ్ఞానముత్తుగారి కోర్టులో నీ దినము పైకేసు జరిగినది. 19వ ప్రాసిక్యూషన్ సాక్షి మదనపల్లిలో డిప్యూటీ సూపరింటెండెంటుగారండి ప్రస్తుతముకర్నూలుకు మార్చబడిన శ్రీ రామలింగస్వామిగారి ఛీఫ్, క్రాసుపరీక్షలు కాబడినవి.

ఛీఫ్ పరీక్షలో శ్రీరామలింగస్వామిగా నీవిధముగ చెప్పిరి.

3-1-44 తేదీ మధ్యాహ్నము 1 ఘంటకు మదనపల్లినుంచి వచ్చితిని వెంటనే డి. ఎస్. పి. బంగారాకు పోయి డి. ఎస్. పిగారితో మాట్లాడి చిత్తూరు - పలమనేరి రోడ్డులోన, పలమనేరి పత్తికొండరోడ్డులోనున్న ఆరాత్రియే ట్రాపును పంపుటకు నిశ్చయించినాము. మేము మాట్లాడి నిశ్చయించినప్పుడు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ. అళ్వారునాయుడుగారున్నూ అచ్చట వుండినారు. నేనే అచ్చటకరెన్సినోట్లలో ఇనిషియల్సు వేసి డి. ఎస్. పి వద్ద నిచ్చినాను. పైరెండురోడ్లలో ట్రాపును పంపుటకు ఏర్పాటులనంగూర్చి డి. ఎస్. పి గారు డిస్ట్రిక్టు మాజిస్ట్రేటుగారికి తెలిపినారో, లేదో నాకు తెలియదు. బంగారాపునుంచి సాయంత్రం 3 ఘంటలకు నేను దిగియుండిన ముసాఫరు బంగాళాకు వచ్చితిని. అచ్చటికి వచ్చినవెనుక చిత్తూరు-కాట్పాడి రోడ్డులోను నాలాను ట్రాపును పంపిన బాగుగా నుండునని నాకు తోచినది. కావున అట్లుచేయుటకు నిశ్చయించి యీ సమాచారమును డి. ఎస్. పి. గారికి తెలిపితిని డి ఎస్. పి. గారు, నేను నిశ్చయించి చేయదలచి తెలిపిన కార్యమును గూర్చి డి. ఎస్. గారికి కంపజేసినట్లు నాకు తెలుసును.

ఆ దినమున మరికొంతసేపటికి నేను పలమనేరి-పత్తికొండ రోడ్డుకు పయనమైతిని. ఆ మరుసటిరోజు ఉదయము చిత్తూరు- కాట్పాడి, చిత్తూరు పలమనేరి రోడ్డులలో జరిగిన సమాచారమంతయు వివరముగా చిత్తూరుసర్కిల్ ఇన్‌స్పెక్టరుగారు రచ్చటికివచ్చి చెప్పిరి. ఇంతటితో ఛీఫ్‌పరీక్ష ముగిసినది.

క్రాస్ పరీక్ష

నేను మొదట డి ఎస్. పి గారితో మాట్లాడినప్పుడు చిత్తూరు - కాట్పాడిరోడ్డులోనున్న ట్రాపును పౌర్ణమియందు నాకు తోచలేదు. ఆ రోడ్డులోకూడా కొంత అక్రమము జరుగుచున్నదని, యంతకు సుమారు 10 దినములకు పూర్వము నాకు తెలియును. అందువల్ల నట్లు చేయుటకు నిశ్చయించితిని.

ఈ రోడ్డులో విపరీతమైన దిక్షణ యున్నదా? యని ముద్దాయి వకీలు శ్రీ రాఘవరావుగారడిగినందుకు నాకట్టిదానిపై దిక్షణ యున్నదని సాక్షి చెప్పిరి. నేనన్న డి. ఎస్. పి గారున్న మొదట అడిగిన సమాచారమును డి ఎస్ గారికి తెలిపినారో, లేరో గాని, పిమ్మట నేను నిశ్చయించిన సమాచారమును మాత్రము డి. ఎస్. గారికి తెలిపినట్లు నాకు తెలుసును.

ఇచ్చట చేయవలసిన ఏర్పాటులనంగూర్చి సర్కిల్ ఇన్‌స్పెక్టరుగారికి యొప్పగించితిని. ఇతనితో క్రాసు పూర్తిగా జరిగి డి. డి ఫిర్యాదులు విచారణకై 21, 22 తేదీలకు వాయిదావేయబడినది. (స్వ. వి.)

నన్నానం

నంద్యాల: పురపాలక సంఘమునకు సభ్యులుగా ఎన్నుకోబడిన ఆర్. బలరాం శంకుగారి గౌరవార్థం అత్మకూరు గ్రామంలో అంబటి రామిరెడ్డి, మాదాల నారాయణశెట్టిగార్లు అల్పాహారవిందు నేర్పాటు చేసిరి. కె. చెంచి రెడ్డిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగెను.

శ్రీ కాకుళం తుపాను బాధితులై అతి దీనులై యిక్కట్టులకోర్చుకొనుచున్నటువంటివారికి వైస్రాయ్ కమిటీవారు విడుదల్లు, ప్రభుత్వ తాబేదార్లు కూపరు పంచిపెట్టిరి.

వార్షికోత్సవం

నంద్యాల:—స్థానిక శామ్యుల్ పరమహంస మఠపు జ్ఞానోదయమందిరి 15 వ వార్షికోత్సవం జేలపాండ్య సుబ్బారావుగారి అధ్యక్షతను జరుపబడెను. శ్రీరామయం శేషగిరిరావు, శ్రీ నంబూండిస్వామి "ద్వాంద్వములు" "శిక్షాపాఠ్యాక్షము"ల నురించి వుపన్యసించిరి. మండల అధ్యక్షులు రాజా పెద్ద సుబ్బారాయుడుశ్రేష్ఠిగారు వందనము లర్పించిరి.

పెంగాలు యూనిసిఫి

సోవియట్ మిత్రమండలివారు సోవియట్ స్వాతంత్ర్య యుద్ధం, కాకేషస్ అను రెండు రష్యన్ ఫిలిములు 7 వ తేదీన స్థానిక పరమేశ్వరి టెక్నికల్ పాఠశాలలో ప్రదర్శించిరి. 1000 రూపాయలు వసూలైనవనియు, ఆ మొత్తము పెంగాల్ యూనిసిఫి సహాయపడుటకు సోవియట్ మిత్రమండలి కార్యదర్శి జగన్నాథరావుగారు వ్రాయుచున్నారు.

NOTICE OF SUBMISSION OF DRAFT SCHEME UNDER SECTION 14 (2).

(Rule 46 of the Madras Town Planning Rules 1933)

BELLARY MUNICIPALITY.

1. Northern Extension Town Planning Scheme.
2. Fort Area Town Planning Scheme.
3. New Municipal Extension Town Planning Scheme.

It is hereby notified that the draft scheme approved by the Municipal Council in its resolution No. 197, 198 dated 22—9—43 and 301 dated 29—12—43, under Section 14 (2) of the Madras Town Planning Act 1920 for the area described in the schedule below has been submitted to the Government through the Collector, the Board of Revenue and the Director of Town Planning on 6—10—43 and 31—3—44.

Municipal Office, Bellary, dated 31—3—44 | K. VENKATADRI, *Commissioner.*

SCHEDULE OF BOUNDARIES.

1. *Northern Extension Town Planning Scheme.*

NORTH:—The same starts from a point 550 feet from the South West corner of Survey No. 248 on the Western boundary of survey No. 248 runs straight towards East the South-West corner of S. No. 247. Then it runs along the Southern boundary of survey No. 247 upto its meeting with the South East corner of S. No, 247. Thence its runs straight cutting across S. No. 241 meeting the North West corner of S. No. 238 then it runs along the Northern boundary of S. No. 238 upto its meeting with the survey stone at the junction of S. No. 242, 238 and 241, turns east and runs along the boundary along the Northern boundaries of S. Nos. 238, 378, 379, 380, 381, 386, 387, 391, 392, and 393 upto its meeting the North East Corner of S. No. 393.

EAST:—From the North East corner of survey No. 393 runs along the Eastern boundary of survey No. 393 upto its junction in the Sanganakal Road and Moka Road, then it runs along with Western boundary of Moka Road to the junction of Kappagal Road just opposite to the District Police Office. From then it turns round and along the Eastern boundary of Kappagal Road till it meets the Northern boundary of Club Road.

SOUTH:—From the junction of Club Road and Kappagal Road it runs along the Northern boundary of Club Road till it meets the South-West corner of S. No. 944 at the South West corner of D. I. G's. bungalow.

WEST:—From the South-West corner of S. No 944 it runs along the Western boundary of S. No. 944 upto its meeting with the North-Western corner of S. No. 944. Then it runs straight to the junction of S. No. 356 and S. No. 357. From then it runs along the Eastern boundary of 357 till it reaches the bend stone at a distance of 326 feet. From there it runs in a straight line to the junction of S. No. 358 and 518. From there it runs along the Western boundaries of S. Nos. 248, 260, 361 and 248 till it reaches he point at distance of 550 feet from the South West corner stone of S. No. 248.

SCHEDULE OF BOUNDARY.

2. *Fort Area Town Planning Scheme.*

NORTH:—From the junction of Siruguppa road and the Fort Ring road (North) the line runs along the Northern Boundary of the ring road till it reaches the theodilite station at the foot of the hill and at a distance of 1135 feet from the junction of the roads.

EAST:—From the foot of the hill the line runs along the Eastern boundary of the land reserved under Ancient Monumental Act; running along the Western side of the Babu Studio etc. as shown in red in the plan and reaches the Northern side of the Fort Ring Rord (South) cutting across the Fort Walls.

SOUTH:—From the above point, the boundary runs along the line shown red in the plan till it reaches the Booster Pumping Station. From this point it cuts across the Trunk Road thus reaches the southern side of the Trunk Road. From thence it runs along the Eastern boundary of the Siruguppa Road till it reaches the Brucepet Level Cross.

WEST:—From there it runs along the Eastern Boundary of the Siruguppa Road till it reaches the Fort Ring Road (North).

SCHEDULE OF BOUNDARY.

3. *New Municipal Extension Town Planning Scheme.*

NORTH:—Point on the Sanganakal road just opposite to the culvert and at a distance of 416 feet from the junction of S. No. 424, 409 and 423.

EAST:—From the above point the boundary runs towards South to the North East corner of S. No. 421 cutting across S. No. 424. From thence it runs along the Eastern Boundary of S. No. 421. till it reaches the South East corner of S. No. 421. From thence it runs along the Eastern Boundaries of S. Nos. 862, 863 and 866 till it reaches the South East corner of S. No. 866. From there it runs in a straight line to the junction of S. No. 878 and 879. From this point the boundary runs in a straight reach, till it meets the South East Corner of S. No. 823.

SOUTH:—From the South East corner of S. No. 823 the line turns towards the West and runs along with Northern boundaries of S. No. 821 and 822 till it meets the North West Corner of S. No. 822.

WEST:—From the above point the line runs towards North and runs along the Eastern boundaries of S. Nos. 441, 442, and 432 till it reaches the Northern side of the Trunk Road. From there the line turns towards the West thus following the Southern boundary of S. No. 439 till it reaches the South West corner of S No 439. From there it runs towards North and runs in a straight line along the Western boundaries of S. Nos. 439, 438, and 836 till it meets South East corner of S No. 437. From there it runs in a straight reach towards North along the Eastern boundaries of S Nos. 941, 942, 850, 849 and 851 till it meets the junction of 857 and 851. From there it turns towards the West and runs along the Eastern boundaries of S. Nos. 941, 942, 850, 849 and 851 till it meets the junction of 857 and 851. From there it runs along the Eastern boundaries of S Nos. 855 and 431 to the North East, corner of S. No. 431. From there it runs along the Northern boundary of S. No. 431 till it reaches the Sanganakkal Road. From there it runs in a straight reach along the Western boundary of S. Nos. 412, 411, 410, 421, 423 and 424 till it meets the point specified in the Northern Boundary.

Municipal Office, Bellary, dated 31—3—44. | K. VENKATADRI, *Commissoiner.*

దేవాలయ పరిశుభ్రతకు

పుత్రకు జైవత్వమునకు దగ్గర సంబంధము కలదు. ఆరోగ్యమయమునుగా పుత్రమూ స్నానము చేయుటకు మనము పరిశుభ్రమైన సబ్బునే వాడవలెను. సబ్బులో యేదో యుండవచ్చును. కాని గోద్రేజ్‌యొక్క అన్ని లాయిలెట్సు పలెనే గోద్రేజ్ చందనసబ్బులో నుండు స్వచ్ఛమయిన, ఉత్తమ, మూలికా తైలములు, ఎస్సెన్సులు, ఛాయాశుద్ధిగా వాడబడినవి. ఇవి మనకు సంతృప్తి కలియజేయు. గోద్రేజ్ చందనపు సబ్బు, స్వచ్ఛమైన సైమూరు చందనతైలములో తయారుచేయబడినది. అది హాయినిగొల్పు, చల్లని మనోహరమగు సువాసనల నురుగును పుట్టించును. మీగడవంటి యీ మూలికా తైలములు నురుగు రోమకూపములను శుభ్రపర్చి, చర్మమును మొహమ్మదీయలే సుకుమారజేయును. చర్మవనము చేకూర్చును. గోద్రేజ్ పెటులబుల్ చందనసబ్బుకంటే స్నానములకు మంచిది వేరేకలదా యని మనలో మనము ప్రశ్నించుకొని నిష్పక్షపాతముగా నమూనా పరీక్షచేసి చెప్పుకొనవచ్చును. ఎందువల్ల నగా, శరీరమే జీవనియొక్క అలయము.

గోద్రేజ్ లిండ

క్రిమి సంహారకము, చికిత్సా సుగుణములు గల వేపమాన లక్షణములు గలది.

నెం. 1 : నెం. 2

'పర్ని' . కాండిల్ లిండ(నీరు). ఫ్యామిలీ టర్కిష్ బాత్ షేవింగ్ స్టిక్ షేవింగ్ 'కాండ్'

నూటికి నూరుపాళ్లు పరిశుద్ధమైన దనియు, జంతువుల గ్రాస్వ చేరలేదనియు గ్యారంటీ యివ్వబడినది.

Godrej Sandal

గోద్రేజ్ చందన

టాయిలెట్ సబ్బులు

గోద్రేజ్ సోప్సు, లిమిటెడ్. బొంబాయి (104, లాస్ట్) : బొంబాయి (3, లాస్ట్)

గోద్రేజ్ సబ్బుల పెట్టెలు		తిల్లతగ్గింపు ఖరీదు			
నెం. 1.	... 9 అణాలు.	లండన్	... 5½ అణాలు.	పామరి	... 2½ అణాలు.
నెం. 2	6½ అణాలు	లక్స్	5½ అణాలు.	లక్స్‌టోపర్	... 3 అణాలు.
[illegible]	4½ అణాలు	[illegible]	5½ అణాలు	సుపింగ్	7½ అణాలు
[illegible] (లండన్)	1½ అణాలు			షేవింగ్ కాండ్	4½ అణాలు

సంగము మాయు ఆర్డ్రాగ్రేస్ అల్పాహార టర్కిష్ టాన్సు వుండు చోటుల ఖరీదును తొంబదియు ఎక్కువగా వుండును.

దుమ్ముతో

ఊపిరితిత్తులలోనికి

జాడ్యము ప్రవేశించును

ఉక్కిరిబిక్కిరిచేయు వేడిగాలిలో క్రిమిపూరితమైన దుమ్ముండును. అందు వలన, పెప్పుబిళ్లలను తీసుకొనినచో గొంతు బొంగురుపోవుట, ఊపిరితిత్తుల బాధలు మొదలగునవి రానీయరు.

పెప్సు మీనోటిలో కరిగి అది శ్వాస కోశములలో వ్యాప్తమగుచు పోవును. ఈ విధముగా పెప్సు అంటువ్యాధుల రేకెత్తించు క్రిములను రూపుమాపి గొంతు, రొమ్ముపడిశమును మాన్పి విషజ్వరము, చలిబాధలు, శైత్యములు, దగ్గులనుంచి కాపాడును. వీటిలో నున్న సాంబ్రాణి కాపాడుటకుగాను గాయపడిన [illegible] లో అమర్చబడి సీలువేయబడినవి. ప్రతిస్థానములో కొద్దిప్రక్కన. [illegible] పట్టకగలవు ఏజంట్లు:-మెసర్స్ బాబా అండ్ కో, పిటి మద్రాసు

పెప్సును తీసికొనుడు.

PEPS for COUGHS & COLDS & BRONCHITIS

PEPS

నిమ్మనివారకమను ఆఘ్రాణగుళికలు.

భారత విమానదళానికి వెంటనే కావాలి

నేలమీదపనులు చేయువారు

WIRELESS OPERATOR

METAL WORKER

ARMOURER

WELDER

ELECTRICIAN

★ పూర్తిగా అర్హతగల టెక్నీషియనుగా వుండవలెనని కోరిక కలదా?

★ ఈ దిగ్యమైన అవకాశాన్ని మీరు పోగట్టుకోవచ్చునా?

★ దిగువ తెలిపినవాటిల్లో మీ కేది యిష్టము?

వైర్లెస్ ఆపరేటరు

మెటల్ వర్కరు

ఆర్మరర్

వెల్డర్

యెలెక్ట్రీషియను

ప్రారంభ తన్నీరులో మీకు నెలకు రు 60/-లు యివ్వబడును.

మంచిజీతంతోపాటు మీకు ఉచితంగా దుస్తులు, పుష్టికరమైన ఆహారం, మంచి వైద్యచికిత్స. అటలకు సౌకర్యాలు, యితర అనేకమైన సదుపాయాలు, కాస్త్రమలు యివ్వబడును. రాత పోను ఉచితంగా ప్రయాణంచేయుటానికి రైల్వే వారంటలతో కొంతలేనంతి నెలవుగూడ యివ్వబడును.

మీరు చురుకదనంగావుండి పనిలో శక్తిసామర్థ్యాలు చూపుగుంటే త్వరగా ప్రమోషను జీతంలో హెచ్చింపు కలుగుతుంది.

భారత వైమానికదళంలో అధికారులను నూటికి 40 మందిని ర్యాంకులలోనుంచే తీసుకుంటారు అర్హతలు, నాయకత్వానికి తగిన లక్షణాలు వున్న ప్రతివారికి ఆఫీసరులకోర్సులోకి పోవటానికి సమానంగా అవకాశం వుంటుంది.

యుద్ధానంతరం దొరికే అవకాశాలకు యిప్పుడే తయారుగండి. భారత వైమానిక దళంలో టెక్నీషియనులుగా పనిచేసి, మంచి శక్తిసామర్థ్యములను కలిగివున్నవారికి యజమానులు ప్రధానంగా గమనిస్తారు.

మీరు మెట్రిక్యులేషన్ గాని అంతకు సమానమైన పరీక్షగాని ప్యాసయి వున్నయెడల, ఉచితంగా అగ్యత్తమైన టెక్నికల్ ట్రేయినింగు పొందు యీ అవకాశాన్ని ఉపయోగించుకొనండి. ఈ టెక్నికల్ వుద్యోగాలలో యేదయినా ఒకదానికి వెంటనే దరఖాస్తు పెట్టుకోండి.

యువకులకు సరియైనది ఐ.ఏ.ఎఫ్.

service of youth I.A.F

దిగువ తెలిపిన జాబితాలో ఏ రిక్రూటింగు ఆఫీసుకైనా వ్రాసికొనుడు.

దక్షిణపు యేరియా

సబ్బాక్ రోడ్,
బెంగుళూరు.

పుదుప్పేట లైన్సు,
మౌంట్ రోడ్ పోస్టాఫీసు, మద్రాసు.

అవనాసిరోడ్,
కోయంబత్తూరు.

మధురరోడ్,
తిరుచునాపల్లి.

భారత్ బిల్డింగ్,
రైల్వేస్టేషన్ రోడ్, తిరువేంద్రం.

"సోరాబ్ మేనర్",
బందరురోడ్, బెజవాడ.

రామవర్మ క్లబ్ బిల్డింగు,
యెర్నాకులం.

మదరాసు సరిహద్దులను పెంచుట

ప్రభుత్వసూచనకు కార్పొరేషను అంగీకారము

మదరాసు, ఏప్రిలు 12:

మదరాసు నగర సరిహద్దులను పెంచి సైదాపేట, కోడంబాకం, పెంబియం, అడయారు, అంబికరై మున్నగు ప్రాంతాలను నగరంలో చేర్చాలనే ప్రభుత్వసూచనకు కార్పొరేషను సంఘం వారు నిన్న సాయంకాలం దీర్ఘచర్చ జరిగినాక అంగీకరించిరి. మేయరు డా॥ నియంతుల్లాగారు అధ్యక్షత వహించిరి.

సభా ప్రారంభమునందు ఎం. ఎస్. సుబ్రహ్మణ్యయ్యరుగారు కార్పొరేషను పనివారికి ప్రతినెల ఆలస్యంగా జీతాలు యిస్తున్నారనియు, యీనెల 13 తేదీన తమిళ సంవత్సరాది కనుక కేవలం యిస్తించవలెననియు కోరి ప్రతినెల 7-12 తేదీలలోగా జీతాలు యిస్తున్నారనియు ఆలస్యమగుచున్న సమయం తనకర్థత చెప్పలేదనియు, లేవు యిప్పించే ఏర్పాటులు చేయుదుమనియు కమిషనరుగారు తెలిపిరి.

నగరంలో ఈరదలు గజ్జిన్యాధిని గురించి విచారించిన ప్రత్యేక సంఘంవారి నివేదిక తరువాత నంగీకరింపబడెను. కార్పొరేషను వైద్యశాలలు 8 లో ఈ జబ్బుగలవారికి ప్రత్యేకంగా చికిత్సచేసి స్నానాలు చేయించి క్రొత్తబట్ట లిచ్చుటకు సబులైటుసోపులు కొనుటకు రూ. 1480 ఖర్చుచేయాలని, శిశు చికిత్సాలయములందు చికిత్సచేయుటకు రూ 2500 ఖర్చు మంజూరు చేయబడెను.

నగర వ్యాప్తి

మదరాసు నగరం సరిహద్దులు పెంచుట గూర్చి కమిషనరు సూచనలో యిట్లు తెలిపిరి. నగరంలో జనసమర్థ మెక్కువయినందున జాడ్యములు వచ్చినపుడు త్వరగ నివారించుటకు ప్రతిబంధకమగుచున్నది. పైగా పరిసరగ్రామాలలో పరిపక్వత లేక, అచటినుండి జాడ్యాలు తరుచు నగరంలోకి ప్రాకుచున్నవనియు ఆరోగ్య శాఖవారు తెలుపుచున్నారు. మదరాసు నగరాన్ని పరిపుష్టంగా, ఉత్తమ నగరంగా నుంచాలంటే మరికొంత ప్రదేశాన్ని అందు చేర్చాలి. ఈ విషయం 1941 లో ప్రభుత్వంవారికి సూచింపగ అపుడు వీలులేదనిరి. ఇపుడు తిరిగి ఆలోచింతురాయని తనను ఫిబ్రవరిలో అడిగినందున, సదరు వారి ఆమోదమును కోరుచున్నాను, అని కమిషనరు తెలిపెను.

కోదండరామ మదల్యారుగారు యీ సూచనను ఆమోదించాలని తీర్మానం ప్రతిపాదించిరి. పి. ఎస్. భాష్యంచెట్టిగారు బలపరచుచు యిటువంటి సూచన సత్యమూర్తిగారు యిదివరకు గావించిరనియు, అప్పుడు అంగీకరించకపోయినను, యిపుడు వారి ప్రతిపక్షులు అంగీకరించినందుకు సంతసించుచున్నామనిరి. ఈ మార్పు చాల అవసరమనిరి.

జి. రంగయ్యనాయుడుగారు బలపరచుచు, నగరాన్ని పెంచినచో పరిపాలనా కష్టాలు ఎక్కువగుననియు క్రొత్తగ చేర్చుకొనబడిన గ్రామాలలో పంటలు తగ్గిపోవుననియు, అట్టిచిక్కులు తొలగించాలనియు చెప్పిరి.

టి. సుందరరావు నాయుడుగారు ప్రతిపాదనం గా మాట్లాడుచు, క్రొత్తగ చేరిన గ్రామస్థులకు పన్నులు అధికమగును. కనుక వారికి కష్టంగా నుండునని రి.

కమిషనరుగారి ప్రకటన

కమిషనరుప్రసంగించుచు, ప్రభుత్వంవారు తన అభిప్రాయమడిగినపుడు, సభవారి అభిప్రాయమడిగి చెప్పదలచి యీ సూచన గావించితినని రి. నగరం పెంచకపోయినచో జాడ్యాలు నిరోధించుట కష్టమనియు, మదరాసు పెరుగకున్నచో ఇండియాలో మూడోనగర మనే గౌరవం మదరాసునకు పోయి త్వరగ పెరుగుచున్న హైదరాబాదునకు దక్కుననియు చెప్పిరి. పైగా నగర ఇంప్రువుమెంటు ట్రస్టు ప్రభుత్వంవారు స్థాపించినచో వారు యిప్పటి సరిహద్దులలోనే యేయైన అభివృద్ధి కార్యములు చేయగలరు. అని చాల తక్కువ యుండును. నగరం పెంచినచో ట్రస్టు బాగా పని చేయగల్గుననిరి. మరియు యిప్పటినుండి పని చేసినచో పరిసరాలను చేర్చుకొనుట 2, 3 ఏండ్లలో చేర్చుకోవచ్చుననిరి.

ఎం. ఎస్. సుబ్రహ్మణ్యయ్యరుగారు యీ సూచనను సకాలమున వచ్చినదనిరి. నగరంమందంతే మాదని అరవలు ఆంధ్రులు పోటీ పడుచున్నారు. కనుక నగరం పెంచినచో యిరువురు చెలి సగం చేసుకోవచ్చుననిరి.

ఈ విషయం యిపుడు తీర్మానింపక, కమిషనరు ఒకస్కీము తయారుచేసి అర్థికోపసంఘమునకు పంపాలని రామాదేవ నాయుడుగారు ప్రతిపాదించగ యింకొకరు బలపరచిరి. ఆ సవరణ ఓటునకు పెట్టగ ఓడిపోయెను. రామాదేవనాయుడుగారు ఓట్లు లెక్కింప గోరిరి.

వెంకటేశ్వర ఘాట్ రోడ్డు - తిరుపతి



నడిరోడ్డులో నిర్మింపబడిన 'మాలవాని గుండము వంతెన'! దీని నిర్మాణమునకే 40 వేల రూపాయలు పట్టినవి. చిన్న చిన్న వానలకే పెద్ద పెద్ద వాగులు బయలుదేరు ఈ స్థలములో రోడ్డుకు ప్రమాదము కలుగకుండ ఆ నీటి ప్రవాహములను అరికట్టుటకై ఈ వంతెన దిట్టమైన అడ్డగోడలతో భద్రముగా నిర్మింపబడినది.



పూనా న్యాయవాదులు, ఆంధ్రవిద్యార్థిసంఘ వార్షికోత్సవ సందర్భమున డా॥ పి. రత్నం, యమ్.ఏ. పి. హెచ్. డి. (లండను) వారి సతీమణిగార్ల అధ్యక్షతక్రింద తీయబడిన ఛాయాచిత్రం.

డా॥ బి. విశ్వనాథంగారు

బెజవాడ, ఏప్రిల్ 13:

డా॥ బి విశ్వనాథంగారు, క్రొత్తగ నియమింపబడిన మదరాసు వ్యవసాయశాఖ డైరక్టరు సేడుదయం ఎక్స్‌ప్రెసులో ఢిల్లీనుండి మదరాసు పోవుచుండిరి. 15 వ తేదీన రామరెడ్డిగారివద్ద చార్జి పుచ్చుకొందురు. ఎల్. నరసింహారావుగారు, జిల్లా వ్యవసాయ శాఖోద్యోగియు, అడుసుమల్లి గోపాలకృష్ణయ్యగారును వారిని స్టేషను వద్ద మారిరి.

వ్యవసాయశాఖయందు మీరు అనుసరింపవలచినస్కీము ముఖ్యమయిన వేనని ఆంధ్రపత్రికవిలేఖరి అడుగ సస్యాభివృద్ధి ప్రచారము, సేల వృధాగా నుంచకుండుట, యుద్ధానంతరం వ్యవసాయాభివృద్ధి యని తెలిపిరి.

నల్లూరి రాజయ్యచౌదరిగారి అస్వస్థత

తెనాలి, ఏప్రిల్ 11:

తంజావూరు జైలులో డిటెన్యూగా నుండి పెరోలుపై విడుదల గాబడిన శ్రీ నల్లూరి రాజయ్య చౌదరిగారికి చాలా అస్వస్థతగా నున్నది. నోటిలెంట దగ్గుతో రక్తముగూడ పడుచున్నది. యింకెవరకు వారి శరీరములో స్వాస్థ్యము చిక్కలేదు. చాలా బలహీనముగా నున్నారు. (స్వ వి.)

చావలి బాలసుందరంగారి విడుదల

తెనాలి, ఏప్రిలు 11:

రేపల్లెతాలూకా నిజాంపట్నం కాపురస్తులు కాంగ్రెసుప్రముఖులు నగు శ్రీ చావలి బాలసుందరంగారిని యడ్లపల్లి రైలు భళీ పాల్గొనారని తెనాలితాలూకా పోలీసువారు అరెస్టుగావించి తెనాలికి తీసికొనివచ్చి తిరిగి వదలి వేసిరి. (స్వ. వి.)

తెనాలిలో బియ్యంరేషనింగు మేనెల 15 వ తేదినుండి

తెనాలి, ఏప్రిల్ 11:

తెనాలిలో బియ్యంరేషనింగు మేనెల 15 వ తేదీనుండి ప్రారంభం కాగలదనియు, అన్నివార్డులలోను ఇండ్లలెక్కలు పూర్తికాని కారణమున మేనెల 15 వరకు వాయిదాపడినదనీ రేషనింగు ఆఫీసరుగారు తెలిపిరి. (స్వ. వి)

ఘర్షణ

మేయరు వోట్లు లెక్కించుచుండగ దామోదరం నాయుడుగారు ఎస్. శివరాజుగారివద్దకుపోయి మాట్లాడుచుండిరి. ఓట్లు లెక్కించుచున్నపుడు కాన్వాసు చేయరాదని చంగల్వరాయనుగా రాక్షేపించిరి. తాను ఎవరితోనైన మాట్లాడుటకు హక్కుగలదు. నీవాక్షేపించ నక్కరలేదు. నోరుముయ్యి అని దామోదరంగారనగా అందరు గోలచేసి ఆతని మందలించిరి. మాట పైమాటవచ్చి రోషాలు ఎక్కువయి, నాయుడుగారు చేయెత్తేరు గూడాను. ఇరువురు సభ్యులు సర్దుబాటుచేసిరి.

సవరణను 14 ప్రతిపాదులు 13 గురు అనుకూలురు వోటుచేసిరి. సవరణ ఓడిపోయి తీర్మానం అంగీకరించబడినట్లు ప్రకటించబడెను.

స్థానిక వార్తలు

ఉద్యోగుల మార్పు

మదరాసు, ఏప్రిలు 12:

పి. హెచ్. రామారెడ్డిగారు, వ్యవసాయశాఖ డైరక్టరు సింగపు నేకోనుటకు ముందు 6 నెలలు సెలవు ఏప్రిలు 15 నుండి ఒసంగబడిరి. వారిస్థానే రా. బ. డాక్టరు బి. విశ్వనాథంగారు నియమింపబడిరి.

సి. ఎన్. విలియమ్సుగారు, హోము సెక్రటరీ 6 నెలలు సెలవొసంగబడిరి.

ఎ. గోపాలకృష్ణగారు జిల్లావ్యవసాయ శాఖాధికారిగారు ఏప్రిలు 1 నుండి 4 నెలలు సెలవొసంగబడిరి.

ఎన్. నరసింహయ్యరుగారు, అనంతపూరు కోఆపరేటివు డిస్ట్రిబిస్ట్రారు, ఉత్తర ఆర్కాటుజిల్లాలో స్పెషలు డెవలపుమెంటు ఆఫీసరుగా నియమింపబడిరి.

పి. సాంబమూర్తిగారు, కడప కమర్షలు టాక్సు ఆఫీసరుగా నియమింపబడిరి.

హెచ్. జి. జాక్సనుగారు అనంతపూరు సూపరింటెండింగు ఇంజనీరు 6 వారాలు సెలవొసంగబడెను.

మేయరుగదిలో దోపిడీయత్నము

నిన్నరాత్రి రిపన్నభవనమున మేయరుగదిని, కాన్సిలులాబీలకు వెనుకవైపునగల మరొకగదిని దోపిడిచేయుటకు ఎవరో ప్రయత్నంచేసినట్లు ప్రొద్దున తెలిసెను. కాన్సిలులాబీలు తలుపుతెరచి యుండెను. దొంగ యీహాలువెనుకభాగమున నున్న గదితలుపు తెరవలేకపోయెను. వరదల బాధితులకు సహాయమొసగుటకై చీరలు, యితరవస్త్రములు అగదిలో యుంచబడి యుండెను. ఆదొంగ రిక్తహస్తములతో వెళ్ళిపోయెనని తోచుచున్నది.

ఎల్. వి. ఎం. వైద్యులు

మదరాసు జేకియవైద్యపాఠశాల ప్రిన్సిపాలు డా॥ వి. వి. కృష్ణరావుగారును మరికొందరును గవర్నరుగారిని 6 వ తేదీన రాయబారంవెళ్లి, సెంట్రలుబోర్డు ఆఫ్ ఇండియను మెడిసను స్థాపించాలనియు, అలోపతి వైద్యులకొసంగిన సౌకర్యాలు ఎల్. వి. ఎం. లకు ఒసంగవలెననియు, కోరిరి. మెడికలు ప్రాక్టిషనర్సు రిజిస్టరులో 5 సంవత్సరములవరకు ఎల్. వి. ఎం. లు చేర్చుకొనబడేటట్లు ఏర్పాటు చేయాలనియు కోరిరి. గవర్నరుగారు సానుభూతితో వినిరి.

నాగళ్ల కృష్ణయ్యగారి విడుదల

తెనాలి, ఏప్రిల్ 11:

తెనాలి తాలూకా అనంతవరం గ్రామ కాపురస్థులు నాగళ్ల కృష్ణయ్య (గాంధీ) గారిని యడ్లపల్లి రైలుస్టేషనులో పాల్గొనందులకు పోలీసువారు అరెస్టుగావించి స్వంతభూమిమీద విడుదల గాంతుమని ఈ నెల 19 వ తేదీన తిరిగి కోర్టుసమక్షమున గావలెనని తెలియజేసిరి. (స్వ వి.)

పెనుమత్స సుబ్బరాజుగారి అరెస్టు

నర్సాపురం, ఏప్రిల్ 11:

జాతీయవారపందర్భంలో యుద్ధవ్యతిరేక ప్రచారం సాగించినారని నిన్నటి నివం స్థానికపోలీసులు సుబ్బరాజుగారిని అరెస్టుచేసిరి.

ఐ.సి.ఎస్. ఉద్యోగికేసు

తంజావూరు జిల్లాకలెక్టరుసాక్ష్యం

రాజమండ్రి వరము, ఏప్రిల్ 10:

శ్రీ టి యస్ స్వామినాథన్ ఐ సి. యస్. కు. అయ్యతరామయ్యగారమీద జేబదొంగ కేసులో నేడు ప్రాసిక్యూషన్ పక్షమున 115 సాక్షిగా తంజావూరుజిల్లా కలక్టరు భాన్ బహద్దరు మహమ్మద్ ఇస్మెయిలు సాహెబుగారిని, స్పెషల్ మేజిస్ట్రేటు రావుబహద్దరు టి. యస్. రాజమయ్యగారు విచారించిరి.

తాను 1942 ఆగస్టు 13 వ తేదీ మొదలు 1942 నవంబరు 10 వరకు రాజమండ్రిజిల్లాకు మేజిస్ట్రేటుగా నుంటి మనియు, తాను వార్జి తీసికొనినప్పుడు తనకు ఘయిన్నరసీరుబుర్కు, యిన్నలేదనియు తాను వార్జి వప్పగించునప్పుడు ఘయిన్న రసీదుబుర్కును వప్పగించలేదనియు ఇన్సెయిలుగారు చెప్పిరి. 1940 సి. సి నెం. 99 లో తాను తీర్పు చెప్పితి మనియు, యీకేసుకు సంబంధించిన పంద రూపాయల నోటును తాను చూడలేదనియు, చార్జి తీసికొనినప్పుడు తనకు పంద రూపాయలనోటును వప్పగింపలేదనియు సాక్షి చెప్పెను.

శ్రీ స్వామినాథన్ గారి పక్షమున రావుబహద్దరు అవధరాల రామారావుగారు క్రాసుపరీక్ష చేయగా 1940 సి. సి. 99 లో తాను 1942 అక్టోబరు 14 వ తేదీన తీర్పు చెప్పితి మనియు, తమముందు పని చేసిన జాయింటు మేజిస్ట్రేటు యీకేసుకు సంబంధించిన సాక్ష్యమును తీసికొని రనియు, అర్గ్యుమెంటులను విని రనియు, 1942 మార్చి 31 వ తేదీన తీర్పు మిత్తము 1942 ఏప్రిలు 3 వ తేదీకి శ్రీ స్వామినాథన్ గారు హాయిదా వేసిరనియు, రాజమండ్రి నెం 1 టవును పోలీసు సబు ఇనస్పెక్టరుగారు 1940 సి. సి. 99 లో వక్క ముద్దాయి పాతసేరస్థుడనియు, పాతసేరస్థుడని రుజువుచేయుటకు కాలండరు ఎక్సట్రాక్టును తీసికొని రావలసియున్నదనియు చెప్పగా శ్రీ స్వామినాథన్ గారు 1942 ఏప్రిల్ 3 వ తేదీకి హాయిదా వేసిరనియు సాక్షి చెప్పెను. 1942 అక్టోబరు 8వ తేదీని యీకాలండరుఎక్సట్రాక్టు దాఖలు చేయబడినదని సాక్షి చెప్పెను. 1940 సి. సి. 99 కు సంబంధించిన రికార్డును చూచునప్పుడు వందరూపాయల నోటుకు సంబంధించిన కాగితమేమియు కన్పించలే దనియు, యీ కేసులో తీర్పు వ్రాయునప్పుడు రెండవముద్దాయిని యీ కేసుకు సంబంధించిన ఆస్తి ఏమైన వున్నదాయని ప్రశ్నించితిమనియు, రెండవముద్దాయి యీ కేసుకు సంబంధించిన ఆస్తిని గురించి ఏమీ చెప్పలేదనియు, ఈ కేసుకు సంబంధించిన 51 వ ఫారమును తాను చూడలే దనియు సాక్షి చెప్పెను.

1942 సి సి. 66, 1941 సి. సి. 164, 1941 సి. సి. 168 కేసులలో వాయిదాలు పడుటచేతను విచారణ జరుగనందునను ఈ కేసులకు సంబంధించిన అస్తులను తాను చూడలే దని సాక్షి చెప్పెను.

జరిమానా సొమ్ములను పుచ్చుకొనుటకు కాని, వైఆర్డరు రసీదులను యిచ్చుటకు కాని రెండవ ముద్దాయికి అనుజ్ఞ యివ్వలేదని సాక్షి చెప్పెను. 5-9-42, 21-9-42 తేదీలలో రెండవ ముద్దాయి యిచ్చిన వైఆర్డరు రసీదులను చూపించగా తమకు ఏమియు తెలియదని సాక్షి చెప్పెను.

అస్తులకు సంబంధించిన క్వార్టర్లీ రిటరును గురించి ప్రశ్నింపగా 1942 సెప్టెంబరు ఆఖరున పంపవలసిన రిటరును, 1942 ఆగస్టు, సెప్టెంబరు నెలలలో కాంగ్రెసు తిరుగుబాటు సందర్భమున ఏర్పడిన పనులలో చిక్కుకొనియుంటి మనియు, రిటరును పంపిన దేనిది చెప్పలేనియు సాక్షి చెప్పెను.

తాను మేజిస్ట్రేటుగారు తమ ఆఫీసును తనిఖీచేసిన సమయమున ప్రశ్నింపగా శ్రీ టి భాస్కరరావు అనుయాయి తనిఖీచేసినప్పుడు శ్రీ భాస్కరరావుగారికెంతసేపు వుంటి మనియు, కలక్టరుగారు అన్ని ప్రశ్నలను రెండవ ముద్దాయికే అడిగి రనియు ఇన్స్పెక్షనుకు సంబంధించిన కాయితములకు తమకు కలిగినట్లు జ్ఞాపకములేదనియు సాక్షి చెప్పెను.

రెండవ ముద్దాయి క్రాసుపరీక్ష చేయగా తమకన్న రెండుముద్దాయి కాకినాడలో మేజిస్ట్రీయల్ సబుస్టాగా పని చేసెననియు, కాకినాడలో రెండవ ముద్దాయి పనిచేసినంతకాలము కంపెయింటును ఏమీ లేకనియు, రాజమండ్రి వచ్చిన తరువాత రెండవ ముద్దాయిలో చాలా మార్పు కనిపించెననియు సాక్షి చెప్పెను. 1940 సి. సి. 99 కి సంబంధించిన 53 వ ఫారమునందున్న ఎండార్సుమెంటు రెండవ ముద్దాయి వద్దనిలో నున్నదనియు, దానిమీద ఒకటవముద్దాయి ఇనిషియల్సు వున్నవనియు సాక్షి చెప్పెను.

400 రూపాయల రీఫండు వౌచరును గురించి ప్రశ్నింపగా సాక్షి యిట్లు చెప్పెను. "అలస్యమైనదని వక పిటీషను వచ్చెను. ఈ పిటీషనును రెండవ ముద్దాయి కిచ్చి యిందుకు సంబంధించిన రికార్డును చూపించమని చెప్పితిని. కాని రెండవ ముద్దాయి రికార్డును చూపించలేదు. 15-20 రోజులు పోయిన తరువాత యింకో పిటీషను వచ్చెను. రికార్డును చూపించ మని రెండవముద్దాయిని అనేకసార్లు అడిగితిని. కాని అతను రికార్డును చూపించలేదు ఈ విషయమును గురించి సబుట్రెజరీలో ఉత్తర ప్రత్యుత్తరములు జరుగుచున్నవని రెండవ ముద్దాయి మూజువాణీగా చెప్పెను. సబుట్రెజరీలో హుండీరు ట్రెజరీలో యీ కరస్పాండెన్సుగురించి కనుగొనమని హెడ్డుగుమాస్తాతో చెప్పితిని. నేను చార్జి ఒప్పగించుటకు ఒక రోజు పూర్వము అట్టి కరస్పాండెన్స ఏమీ లేదని హెడ్డుగుమాస్తా నాతో చెప్పెను. అంతట రెండవముద్దాయికి సంబంధించిన పెండింగు పనులు ఘయిలులో అతని ప్రవర్తన అనుమానముగా నున్నదని వ్రాసితిని. ఈ విషయమును గురించి విచారించమని వీరభద్రయ్యగారితో చెప్పితిని.

రీఎక్జామినేషనులో 1940 సి.సి 99 కి సంబంధించిన 100 రూపాయలనోటు కేసులో ఎగ్జిబిట్టు కాదనియు, ఈ కేసుకు సంబంధించిన 51 వ ఫారమును తాను చూడలేదనియు, 53 వ ఫారముమీద ఒక టవ ముద్దాయి ఇనిషియల్సు వున్నదనియు సాక్షి చెప్పెను.

ఈ సాక్షి క్రాసుపరీక్ష పూర్తిఅయిన పిమ్మట నేటికి విచారణ ముగిసెను. (స్వ.వి.)

గోదావరి పుష్కరాలు

మద్రాసు, ఏప్రిలు 12:

గోదావరి పుష్కర సమయంలో నదికి రెండువైపులా హిందుస్థాన్ స్కౌటు సంఘమువారు సేవచేయడానికి నిశ్చయించినట్లు, జె. వెంకటరావుగారు నాయకత్వము వహిస్తారు. వలంటీరులుగా చేరదలచిన వారు నెం. 2 నాన్తుమోడా వీధి, మైలాపూరుకు వ్రాయవలెను.

రెడ్ క్రాస్

పాలకొండ బాలికాపాఠశాలా భవనంలో నాగం రామచంద్రప్పరావు నాయుడుగారి అధ్యక్షతను ఈ 3 వ తేదీ జరిగిన సభలో టి. వి. రాఘవులుగారు రెడ్ క్రాసు సంఘములను గురించి ప్రసంగించిరి.

గోస్రిస్ లిమిటెడ్

ఎర్నాకులం (కొచ్చిన్ స్టేట్)

మేనేజింగ్ డైరెక్టరు, శ్రీ కేరళవర్మ. ఎం ఏ. ఆల్ఎ., కొచ్చిన్ యువరాజు.

ఇనపసామ్రాజ్యము, తీగమేకులు, ఏనుగ, సింహంమార్కు మెయిన్ కాగితములు, యెమెరికేపేపరు, గుడ్డ, రేకియబిరడాలు, జాసన కొబ్బరినూనెలు, టాయిలెట్ పౌడర్లు, సబ్బులు, క్షౌరపుకత్తులు, దువ్వెనలు దొరకును.

వివరములకు:— వారణాశి పట్టాభిసీతారామయ్య,
ఆంధ్రజిల్లాల్యిటీ, వైజాంబామినియనులు, బిజినెస్ అర్థనైజరు,
గోస్రిస్ లిమిటెడ్, గాంధినగర్, బెజవాడ.

చేతితో కాగితము చేయుట

వార్ధాలో పరిశ్రమపొంది కాగితకళయందు నేర్పు గడించిన యొక యనుభవశాలిచే వ్రాయబడినది. పుస్తక మంతయు సంపూర్ణముగా చేతితో చేసిన కాగితమునందే ముద్రింపబడినది. 10 చిత్రపటములు గలది. కాగితము చేయు విధానముల పెక్కింటిని అతి విశదముగను సులభముగను పెల్పుచున్నది. ప్రస్తుతి కాలమందు ఇండస్ట్రీగా కాగిత పరిశ్రమ నడుపు నుద్దేశించు వారికి ఈ పుస్తకము మిక్కిలి ఉపయోగకారియు ఆవశ్యకమైన మార్గదర్శకము నిందును.

వెల రూ 0—12—0. పోస్టేజి ప్రత్యేకము.

పెద్ద ఆర్డర్లకు భారీ శాతమైన డిస్కౌంటు.

ది జ్యూవిటరు ట్రేడింగ్ కంపెనీ,

గ్రంథ ప్రచురణాది పుస్తకవ్యాపారులు,
174, రాజపుట్టివీధి, పాత్కాటౌన్, మదరాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Tarabai Chetty Street, G.T.Madras.